Bhavani Publication Trust https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

PRAJA TELEVISION
The People's Favour

రిపోర్టర్లు కావలెను

అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన

ప్రజా టెలివిజన్

యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..

మా యూట్యూబ్ చానల్‌ను
సపోర్ట్ చేయండి
8309979541

సంప్రదించండి: 8309979541, 9494659622

ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 190 | హైదరాబాద్ | బుధవారం 03 జూన్ 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR



## నేను లేకపోతే ఊచలు లెక్క పెట్టేవాడివి!

నీ దేశ ప్రజలే నిన్ను అసహ్యించుకుంటున్నారు

నేను నిన్ను కాపాడుతూ వస్తున్నా

ఇజ్రాయెల్ ప్రధానిపై ట్రంప్ ఫైర్

అంతర్జాతీయ మీడియాలో విస్తృతంగా కథనాలు

వాషింగ్టన్/ టెల్ అవీవ్, జూన్ 2: 'నేను లేకపోతే ఇప్పటికే నువ్వు ఊచలు లెక్కపెట్టేవాడివి. నువ్వొక పిచ్చోడివి. నేను నిన్ను కాపాడుకుంటూ వస్తున్నా. నిన్ను నీ దేశ ప్రజలే అసహ్యించుకుంటున్నారు. నువ్వసలు

- మిగతా 2వ పేజీలో





# సంక్షేమం, అభివృద్ధి.. సమ ప్రాధాన్యం

## తెలంగాణ విజన్-2047 లక్ష్యం దిశగా వెళ్తున్నాం

- అద్దె ఇళ్ల నుంచి పేదలకు విముక్తి
- వ్యవసాయ పారిశ్రామికవేత్తలుగా కర్షకులు
- 22 లక్షల మంది రైతులకు రుణమాఫీ
- మహిళలను కోటీశ్వరులుగా చేసేందుకు ప్రణాళికలు
- రాచరికం, పెత్తనాన్ని తెలంగాణ సమాజం సహించదు: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

హైదరాబాద్, జూన్ 2 (ప్రజాతీర్పు) : 'సంక్షేమం, అభివృద్ధికి తమ ప్రభుత్వం సమ ప్రాధాన్యమిస్తోంది. రెండున్నర ఏళ్లలో ప్రజల ఆశలు, ఆశయాలను నెరవేర్చడంలో విజయం సాధించాం. తెలంగాణ విజన్ -2047 లక్ష్యం సాధించే దిశగా ముందుకెళ్తున్నాం'. అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. అధికారం ఎవ్వరికీ శాశ్వ తం కాదని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాం లో రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని వివరించారు. సికిం ద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో మంగళవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినో త్సవ వేడుకలను ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. సీఎం రేవంత్‌రెడ్డి పోలీసుల నుంచి గౌరవందనం స్వీకరించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రజలకు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడు తూ.. స్వరాష్ట్ర అస్తిత్వం కోసం దశాబ్దాల పాటు సుదీర్ఘంగా జరిగిన ఉద్యమంలో ఎందరో అమరులయ్యారని, వారి త్యాగాలు, తెగువకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఏటా త్యాగాల చరిత్రను స్మరిస్తూ, రేపటి భవిష్యత్‌కు

- మిగతా 2వ పేజీలో



## రాష్ట్రం 25 ఏళ్లు వెనక్కి!

- కాంగ్రెస్ పాలనలో మోసపోనివర్గం లేదు
- కుక్కలు చింపిన విస్తరిగా రాష్ట్రం
- సంక్షోభంలో వ్యవసాయరంగం
- బీఆర్ఎస్ నేత కేటీఆర్
- తెలంగాణ భవన్‌లో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

హైదరాబాద్, జూన్ 2 (ప్రజాతీర్పు) : రాష్ట్రంలో అడ్డదారిలో వచ్చిన కాంగ్రెస్ పార్టీ రెండున్నరేళ్లలోనే తెలంగాణను 25 ఏళ్ల వెనక్కి నెట్టిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి వడ్డించిన విస్తరి లాంటి రాష్ట్రాన్ని కుక్కలు చింపిన విస్తరిగా చేస్తున్నాడని మండిపడ్డా రు. అధికారంలోకి వచ్చి సరిగ్గా సగం సమ యం అయిపోయినప్పటికీ ఈ కాంగ్రెస్ ప్ర భుత్వం చేసింది ఏమీ లేదన్నారు. కాంగ్రెస్ పాలనలో మోసపోని వర్గం అంటూ ఏదీ లే దని, ఇప్పుడు వ్యవసాయం సంక్షోభంలో కూరుకుపోయిందని చెప్పారు. 'రైతుబంధు లేదు, ఎరువుల ఇచ్చేటోళ్ళు లేరు, చివరికి పండించిన పంట కొనే దిక్కు లేదు. ప్రభుత్వం కాళ్ళు పట్టుకున్నా కనికరించని దౌర్భాగ్యం చూస్తుంటే బాధ అవుతున్నది. పెట్టుబడిదారులకు స్వర్గధామంగా ఉన్న తెలంగాణలో ఈరోజు పారిశ్రామికవేత్తల తలకు తుపాకులు పెడుతున్నారు' అని చెప్పారు. తెలంగాణ భవన్‌లో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన తర్వాత కేటీఆర్ మాట్లాడారు. దశాబ్దాల పోరాటం ఫలించినరోజే జూన్ 2 అని, ఈరోజు కేసీఆర్ జీవిత చరిత్రలో ప్రముఖమైన రోజు అని అన్నారు. తెలంగాణ కోసం ఎత్తిన జెండాను

- మిగతా 2వ పేజీలో



## చీలిక దిశగా టీఎంసీ

అధినేత్రి మమతకు రెబల్స్ బెడద

శాసనసభ పక్ష సమావేశానికి 61 మంది ఎమ్మెల్యేలు డుమ్మా

తెరపైకి 'అస్లీ తృణమూల్'

కొత్త పార్టీ దిశగా రెబల్స్ అడుగు

కోల్‌కతా, జూన్ 2: పశ్చిమ బంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. పార్టీ పరిస్థితి రోజురోజుకూ తీసికట్టుగా మారింది. పార్టీ త్వరలో రెండుగా చీలే అవకాశాలు కనిపిస్తున్నాయి. పార్టీలో చేలరేగిన అంతర్గత విభేదాలే

- మిగతా 2వ పేజీలో

# మహిళా సూపర్ మార్కెట్లు!

## డీమార్ట్ తరహాలో ఏర్పాటు.. స్వయం సహాయక సంఘాలకు బాధ్యతలు

### తొమ్మిది జిల్లాల్లో సెర్ప్ కార్యాచరణ.. పైలెట్ ప్రాజెక్ట్‌గా ఖమ్మం

తెలంగాణలోని మహిళలను కోటీశ్వరులను చేస్తాం అన్నది సీఎం రేవంత్‌రెడ్డి మాట. ఆ మాటను నిజం చేసే దిశగా ఆయన నేతృత్వం లోని ప్రజాప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఈ మేరకు సెర్ప్ భారీ కార్యాచరణను సిద్ధం చేస్తోంది. మహిళా సంఘాల ఆధ్వర్యంలో డీ మార్ట్ తరహాలో మహిళా శక్తి సూపర్‌బజార్లను ఏర్పాటు చేయనున్నారు. తొలి విడతగా 9 ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో మహిళా శక్తి సూపర్ బజార్లను, అలాగే ఖమ్మంలో లాజిస్టిక్స్ హబ్, రైస్‌మిల్లును ఏర్పాటు చేయనున్నారు.

(ప్రజాతీర్పు ప్రతినిధి, రంగారెడ్డి జిల్లా)

సెర్ప్ సీఈవో దివ్యా దేవరాజన్ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి.. అందుకు అవసరమైన భూసేకరణ కోసం జిల్లాల కలెక్టర్లకు లేఖలు రాయాలని నిర్ణయించారు. ఈ ప్రాజెక్టుల నిర్వహణ బాధ్యతలను స్థానిక మహిళా సమాఖ్యలకే అప్పగించనున్నారు. మహిళా సంఘాల ద్వారానే వీటిని సమర్థవంతంగా నిర్వహించి, వారిని వ్యాపారవేత్తలుగా మార్చాలనేది ప్రభుత్వ ప్రధాన సంకల్పం. ఈ బృహత్తర ప్రాజెక్టును క్షేత్రస్థాయిలో వేగవంతం చేసేందుకు సెర్ప్ సీఈవో దివ్యా దేవరాజన్ సోమవారం రెవెన్యూ, పౌరసరఫరాల శాఖల ఉన్నతాధికారులతో అత్యున్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో తొలి దశ కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అన్ని నియోజకవర్గాల్లో ఒకేసారి కాకుండా.. ప్రాథమికంగా తొమ్మిది ఉమ్మడి జిల్లా కేంద్రాలైన హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, ఖమ్మం,



నల్గొండ, మహబూబ్‌నగర్, సంగారెడ్డిలలో ఒక్కొక్కటి చొప్పున మహిళా శక్తి సూపర్ బజార్లను స్థాపించాలని ప్రతిపాదించారు. ప్రముఖ రిటైల్ సంస్థ డీమార్ట్ తరహాలోనే ఈ సూపర్ బజార్లలో ప్రజలకు అవసరమైన అన్ని రకాల నిత్యావసర సరకులు, గృహోపకరణాలు, వివిధ రకాల పరికరాలను తక్కువ ధరలకే విక్రయించేలా ఖమ్మంలో మొదటి పైలట్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించనున్నారు. ఈ సూపర్ బజార్ల నిర్మాణానికి జనాభా సాంద్రత ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో సుమారు 5 వేల గజాల స్థలం అవసరమని సెర్ప్ అధికారులు గుర్తించారు. అనువైన ప్రభుత్వ భూముల సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని కోరుతూ ఆయా జిల్లాల కలెక్టర్లకు తక్షణమే లేఖలు రాయాలని

- మిగతా 2వ పేజీలో



## కర్ణాటక సీఎంగా నేడే డీకే ప్రమాణం

10 మంది ఎమ్మెల్యేలకు మంత్రులుగా అవకాశం

బెంగళూరులో భారీ బందోబస్తు

బెంగళూరు, జూన్ 2: కర్ణాటక నూతన ముఖ్యమంత్రిగా డీ.కే. శివకుమార్ బుధవారం ప్రమాణ స్వీకరాం చేయనున్నారు. ఆయనతో పాటే మరో పది మంది మంత్రులు కూడా ప్రమాణ స్వీకారం చేస్తారని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. సమీప వర్గాలు వెల్లడించాయి. మంత్రుల స్థానంలో కేజే జార్జ్, రామలింగా రెడ్డి, కేబీ గౌడ, యూటీ ఖాదర్, ఎం.బీ. పాటిల్, సతీష్ జార్కిహోలి,

- మిగతా 2వ పేజీలో



## తెలంగాణపై వరుణుడి కరుణ

### నాలుగు రోజులు వర్షాలు

(ప్రజాతీర్పు ప్రతినిధి, రంగారెడ్డి జిల్లా)

తెలంగాణ ప్రజలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం చల్లని కబురు అందించింది. గత కొన్ని రోజులుగా భానుడి భగభగలతో అల్లాడుతున్న రాష్ట్ర ప్రజలకు ఉపశమనం కలిగేలా రానున్న మూడు నుంచి నాలుగు రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. నైరుతి రుతుపవనాల రాకతో పాటు వాతావరణంలో చోటుచేసుకున్న

- మిగతా 2వ పేజీలో

# దటీస్.. తెలంగాణ..!

## కలబడి నిలబడ్డ రాష్ట్రం.. నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షకు ప్రతిరూపం

కష్టాలుంటాయని బెదిరింపులు.. అన్నింటినీ దాటుకుంటూ అరుదైన రికార్డు


తలసరి ఆదాయం రికార్డుస్థాయిలో వృద్ధి

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

తెలంగాణ.. 4కోట్ల ప్రజల ఆకాంక్ష. ఎన్నో పోరాటాలు.. ఎందరో అమరుల త్యాగాల ఫలితంగా ఏర్పాటైన రాష్ట్రం. దేశం లో కలబడి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకుని.. ఆ తర్వాత కాలర్ ఎగరేసుకుని నిలబడి ఇది మా సత్తా అంటూ చాటింది తెలం గాణ. తెలంగాణ వస్తే కరెంట్ కష్టాలు.. మేం లేకుంటే మీకు బతుకు లేదు అంటు హేళన చేసిన వారి సవాల్‌ను స్వీకరించి నేడు దేశంలోనే తనకంటూ ఓ ప్రత్యేకతను చాటుకుంది.

### ఉమ్మడి రాష్ట్రం కన్నా మెరుగైన స్థితి

ఉమ్మడి రాష్ట్రంగా ఉన్న కాలంలో, సహజ వనరులు, విస్తారమైన మానవ వనరులు ఉన్నప్పటికీ తెలంగాణ అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉండేది. కానీ, ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిన తర్వాత తెలంగాణ అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. తెలంగాణ తన సేవా రంగాన్ని, ముఖ్యంగా



హైదరాబాద్ కేంద్రీకృతంగా ఐటీ ఎగుమతులు, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు , ఫార్మా రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లి దేశంలోనే అత్యధిక తలసరి ఆదాయం

- మిగతా 2వ పేజీలో

# తెలంగాణపై వరుణుడి కరుణ

(మొదటి పేజీ తరువాయి)

మార్పుల కారణంగా ఉష్ణోగ్రతలు కూడా గణనీయంగా తగ్గనున్నట్లు తెలిపింది. ఆగ్నేయ అరేబియా సముద్రం, లక్షద్వీప్ దీవులు, కేరళ, తమిళనాడులోని పలు ప్రాంతాలతో పాటు బంగాళాఖాతంలోని మరికొన్ని ప్రాంతాల్లోకి నైరుతి రుతుపవనాలు వేగంగా విస్తరిస్తున్నాయని వాతావరణ శాఖ పేర్కొంది. జూన్ 4 నాటికి ఈ రుతుపవనాలు మరింత ముందుకు సాగేందుకు అనుకూల పరిస్థితులు ఉన్నాయని స్పష్టం చేసింది. ఇక తూర్పు మధ్యప్రదేశ్‌కు ఆనుకుని ఉన్న ఛత్తీస్‌గఢ్ ప్రాంతంలో ఉపరితల చక్రవాత ఆవర్తనం కొనసాగుతోంది. ఇది సముద్ర మట్టానికి సుమారు 1.5 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉంది. దీని ప్రభావంతో పాటు ఛత్తీస్‌గఢ్ నుంచి విదర్భ, తెలంగాణ, రాయలసీమ మీదుగా ఈశాన్య తమిళనాడు వరకు ఉపరితల ద్రోణి కొనసాగుతోంది. దీని ప్రభావంతో ఈరోజు రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. రేపు పలు జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు పడే సూచనలు ఉండగా, ఎల్లుండి నుంచి రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో విస్తృతంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని అధికారులు తెలిపారు. అదేవిధంగా ఈరోజు, రేపు, ఎల్లుండి రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రజలు, ముఖ్యంగా రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గత కొద్దిరోజులుగా రికార్డు స్థాయిలో నమోదవుతున్న ఎండల తీవ్రతకు త్వరలోనే చెక్ పడనుంది. రానున్న నాలుగు రోజుల్లో తెలంగాణ వ్యాప్తంగా గరిష్ట ఉష్ణోగ్రతలు 2 నుంచి 4 డిగ్రీల సెల్సియస్ వరకు తగ్గే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు.

# దటీస్.. తెలంగాణ..!

(మొదటి పేజీ తరువాయి)

కలిగిన అగ్ర రాష్ట్రాలలో ఒకటిగా నిలిచింది. రాష్ట్ర ఆదాయ వృద్ధి రేటు విషయంలో దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది. ఈ ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ వృద్ధి రేటు గణనీయంగా పెరిగింది. తెలంగాణ 2021-22 ఆర్థిక సంవత్సరంలో జీఎస్డీపీ (రాష్ట్ర స్థూల ఉత్పత్తి), తలసరి ఆదాయం రికార్డు స్థాయిలో వృద్ధి రేటు నమోదు చేసినట్లు కేంద్ర గణాంకాల శాఖ - ఎంఓఎస్‌పీఐ వెల్లడించింది. ఈ మేరకు రాష్ట్రాల ఆర్థిక వృద్ధి రేటును కేంద్ర గణాంకాల శాఖ సోమవారం ఓ నివేదిక విడుదల చేసింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిన తర్వాత జీఎస్డీపీలో, తలసరి ఆదాయంలో, భారీ స్థాయిలో వృద్ధి రేటు నమోదు అయింది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో జీఎస్‌డీపీలో 19.46 శాతం వృద్ధి రేటు, తలసరి ఆదాయంలో దేశంలోనే అత్యధికంగా 19.10 శాతం వృద్ధి రేటు నమోదు అయింది. 2014-15 ఆర్థిక సంవత్సరంలో జీఎస్‌డీపీలో 12.02 శాతం వృద్ధిరేటు నమోదు కాగా, తలసరి ఆదాయం 10.65 శాతం వృద్ధి రేటు నమోదు అయినట్లుగా గణాంకాలు వెల్లడించాయి. ఇక 2020-21 ఆర్థిక సంవత్సరంలో కరోనా నేపథ్యంలో జీఎస్‌డీపీలో 2.25 శాతం, తలసరి ఆదాయంలో 1.64 శాతం వృద్ధి రేటు నమోదైంది. గత ఆర్థిక సంవత్సరంతో పోల్చితే ఈ ఆర్థిక సంవత్సరం జీఎస్‌డీపీలో 16.85 శాతం వృద్ధి రేటు, తలసరి ఆదాయంలో 17.14 శాతం వృద్ధి రేటు ఎక్కువగా నమోదైంది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ జీఎస్డీపీ ప్రస్తుత ధరల్లో రూ.1,154,860 కోట్లుగా, తలసరి ఆదాయాన్ని రూ. 2,78,833గా కేంద్రం ప్రకటించింది. కేంద్ర గణాంకాలు, కార్యక్రమాల అమలు శాఖ ఈ లెక్కలను అధికారికంగా విడుదల చేసింది. గత ఆర్థిక సంవత్సరంలో కరోనా నేపథ్యంలో జీఎస్‌డీపీ వృద్ధి రేటు 2.25 శాతం మాత్రమే కాగా ఈసారి గణనీయంగా పెరిగింది. జీఎస్‌డీపీలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో గత ఏడాది కంటే 16.85 శాతం అధిక వృద్ధి రేటు సాధించింది. తలసరి ఆదాయంలో వృద్ధి రేటు గత ఏడాది కంటే 17.14 శాతం ఎక్కువ సాధించింది.

# మహిళా సూపర్ మార్కెట్లు!

(మొదటి పేజీ తరువాయి)

నిర్ణయించారు. మరోవైపు.. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం జిల్లాలో లాజిస్టిక్స్ హబ్, రైస్‌మిల్లు ఏర్పాటుకు అవసరమైన పూర్తి సహకారం అందిస్తామని, ప్రభుత్వ స్థలాన్ని కేటాయిస్తామని హామీ ఇచ్చారు. దీంతో ఖమ్మం జిల్లాలో భారీ గోదాం, లాజిస్టిక్స్ హబ్, రైస్ మిల్లుల స్థాపన కోసం 20 ఎకరాల భూమిని కేటాయించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు ప్రత్యేక ప్రతిపాదనలు పంపేందుకు సెర్ప్ సిద్ధమైంది. ఈ మెగా ప్రాజెక్టుల విజయవంతమైన నిర్వహణకు గానూ.. ఆయా జిల్లాల్లో సమర ్థవంతంగా పనిచేస్తున్న మహిళా సమాఖ్యలను ఎంపిక చేయాలని క్షేత్రస్థాయి అధికారులకు సెర్ప్ ఆదేశాలు జారీ చేసింది. ఖమ్మంలో నిర్మించబోయే లాజిస్టిక్స్ హబ్, రైస్ మిల్లులకు సంబంధించి ఏ మండలంలో అయితే భూమిని ఎంపిక చేస్తారో అదే మండలానికి చెందిన మహిళా సమాఖ్యకే పూర్తి నిర్వహణ, పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించాలని అధికారులు భావిస్తున్నారు. భవిష్యత్తులో మిగిలిన జిల్లాల్లోనూ ఇదే తరహా ప్రాజెక్టులు రానున్నందున.. రాష్ట్రంలోని అన్ని మహిళా సమాఖ్యలు ఆర్థిక నిర్వహణకు, వ్యాపార బాధ్యతలకు సిద్ధంగా ఉండాలని సెర్ప్ ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. ఈ నిర్ణయంతో తెలంగాణ మహిళా లోకంలో సరికొత్త ఉపాధి విప్లవం రానుంది.

# రాష్ట్రం 25 ఏళ్లు వెనక్కి!

(మొదటి పేజీ తరువాయి)

దింపేదిలేదని కేసీఆర్ ఆనా డే చెప్పారని గుర్తుచేశారు. 2028 డిసెంబర్‌లో కేసీఆర్ మళ్లీ సీఎం అవుతారని ప్రజలే చెబుతున్నారన్నారు. గత ప్రభుత్వంపైన, కేసీఆర్‌పైన చిల్లర ప్రచారాలు చేసి, అబద్ధాలతో కూడిన విష ప్రచారాలతోని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. అవే అబద్ధాలను డిక్లరేషన్ల రూపంలో 420 హామీల రూపం లో చెప్పి కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కిందని కేటీఆర్ చెప్పారు. దేశమంతా వదిలించుకున్న దరిద్ర కాంగ్రెస్, తెలంగాణకు వచ్చిందన్నా రు. కేసీఆర్‌ను బద్నామ్ చేయాలన్న ఉద్దేశంతో సాగునీటి ప్రాజెక్టుల మీద కాంగ్రెస్ పగబట్టిందని చెప్పారు. కృష్ణా గోదావరి జలాలను గురువుగారికి సంతర్పణ చేసే కార్యక్రమం రేవంత్ రెడ్డి చేస్తున్నాడని విమర్శించాడు. 'నాలుగు సార్లు రైతుబంధు ఎగ గొట్టిన నయవంచకుడు రేవంత్‌రెడ్డి. యూ రియా ఇవ్వని చేతగాని అసమర్థ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. పంటలు కొనలేని సన్నా సి రేవంత్‌రెడ్డి అని 70 లక్షల తెలంగాణ రైతన్నలు రేవంత్ రెడ్డిని అడ్డగోలుగా తిడుతు న్నారన్నారు. ఈ సందర్భంగా మరో ప్రజా పోరాటానికి, తెలంగాణ కోసం సిద్ధం కావాలని కేటీఆర్, పార్టీ నేతలు ప్రతిజ్ఞ కలిసి చేశారు.

## నేను లేకపోతే ఊచలు లెక్క పెట్టేవాడివి!

(మొదటి పేజీ తరువాయి)

ఏం చేస్తున్నావో నీకైనా అర్థమవతుం దా?' అంటూ ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుపై తాజాగా అమెరికా అధ్య క్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర పదజాలంతో మందలించినట్లు అంతర్జాతీయ మీడియా లో కథనాలు ప్రసారమవుతున్నాయి. ఇరు దేశాధినేతలు ఫోన్ సంభాషణలో ఈ పరిణామం చోటుచేసుకుందని శ్వేత సౌధ వర్గా లు చర్చించుకుంటున్నాయి. లెబనాన్‌లోని హెజ్బొల్లాపై ఇజ్రాయెల్ సైనిక చర్యలపైనే ట్రంప్ ఆ వ్యాఖ్యలు చేశారని, తక్షణం దాడు లు ఆపివేయాలని కూడా సూచించారనేది కథనాల సారాంశం. హెజ్బొల్లా కమాండర్‌ను హతమార్చేందుకు లెబనీస్ పౌరులు ప్రాణాలు కోల్పోవడంపై ట్రంప్ ఆందోళన వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఇజ్రాయెల్ సైనిక చర్యల కారణంగా ఇరాన్‌తో దౌత్య ప్రయత్నాలను దెబ్బతింటున్నాయని ఆగ్రహం వ్య క్తం చేశారని సమాచారం. ట్రంప్ మందలింపుతో నెతన్యాహు వెంటనే వెనక్కి తగ్గారని, లెబనాన్‌పై దాడులు నిలిపివేయాలనే నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. ఇజ్రాయెల్‌లో వచ్చే అక్టోబర్‌లో సార్వత్రిక ఎన్నికలు జరుగనున్నాయి. ఈ తరుణంలో నెతన్యాహుపై దేశ ప్రజల్లో తీవ్రమైన అసంతృప్తి నెలకొంది. ఆ వ్యతిరేకతను క్యాష్ చేసుకునేందుకు అధికార పార్టీపై ఇప్పటికే ప్రతిపక్షాలు విమర్శనాస్త్రాలు సంధిస్తున్నాయి. జాతీయ భద్రత విషయంలో అమెరికాకు నెతన్యాహు లొంగిపోయారని ఆరోపిస్తున్నాయి. తమ దేశాన్ని అమెరికాకు బేస్‌క్యాంప్‌గా మార్చారని మం డిపడుతున్నాయి.

# సంక్షేమం, అభివృద్ధి.. సమ ప్రాధాన్యం

(మొదటి పేజీ తరువాయి)

దిశానిర్దేశం చేసుకునే ఒక భావోద్వేగ సందర్భమే జూన్ 2వ తేదీ అని, తెలంగాణ కోటి రత్నాలవీణ అని అన్నారు. 'పుట్టుక నీది, చావు నీది, బతుకంతా దేశానిది' అన్న కాళోజీ మా టలను సీఎం గుర్తు చేశారు. కాళోజీ స్ఫూర్తి తో అధికారం చేపట్టిన నాటి నుంచి రాష్ట్ర హితం కోసం శ్రమిస్తున్నట్లు చెప్పారు. రాచరికం, పెత్తనాన్ని తెలంగాణ సమాజం సహిం చదని, ప్రభుత్వం అంటే నలుగురి చేతిఓ ఉండే పెత్తనం కాదని స్పష్టం చేశారు. తెలంగాణ కల సాకారం చేసిన నాటి ప్రధాని మ న్మోహన్‌సింగ్, సోనియాగాంధీకి ధన్యవాదాలు తెలిపారు.

### మన పథకాలు మరెక్కడా లేవు..

సంక్షేమం, అభివృద్ధికి తమ ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలను తమ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. తమది ప్రజా ప్రభుత్వమని, అధి కారంలోకి వచ్చిన 30 నెలల్లో ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడంలో విజయవంతం అయ్యా మన్నారు. రైతులను వ్యవసాయ పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. వ్యవసాయ రుణాలను ఒకే దఫా రూ.2 లక్షలు మాఫీ చేసి రుణ విముక్తి కల్పించామని చెప్పారు. తొలి ఏడాదిలోనే రైతుల ఖాతాల్లో రూ.22 వేల కోట్లు జమ చేసి, దాదాపు 25 లక్షల మందిని రుణ విముక్తులను చేశామని వివరించారు.

### సౌరశక్తితో నడిచే పంప్‌సెట్లు..

వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌ను కొనసాగిస్తూనే, సౌరశక్తితో నడిచే పంప్‌సెట్ల ఏర్పాటును ప్రోత్సహిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. భరోసా పెట్టుబడి సాయం కింద ఇప్పటి వరకు రూ.27,529 కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లో వేశామని వివరించారు. పెట్టుబడి సాయం కోసం గత ఏడాది వానాకాలం కేవలం తొమ్మిది రోజుల్లోనే రూ.8,744 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని గుర్తు చేశారు. ఈ ఏడాది ఇప్పటికే రూ.5,700 కోట్లు రైతుభరోసా నిధులను నేరుగా రైతు ఖాతాల్లో జమచేశామని, ఇది అన్నదాతల పట్ల మా చిత్తశుద్ధికి, వ్యవసాయం పట్ల మా ప్రాధాన్యతకు నిదర్శనం అన్నారు. 2025- -26 అంచనాల ప్రకారం మన ఆహార ధాన్యాల ఉత్పత్తి రికార్డు స్థాయిలో 236.87 లక్షల మెట్రిక్ టన్నులుగా నమోదైందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రైతుల పంటలు చివరి గింజ వరకు కొనేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే రైతుల ఖాతాల్లో ధాన్యం డబ్బులు రూ.11,300 కోట్లు జమ చేశామన్నారు.

### 'తుమ్మిడిహట్టి'ని పూర్తిచేస్తాం..

సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం చిత్తశు ద్ధితో ఉందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. జలయజ్ఞంలో చేపట్టిన ప్రాజెక్టులు పదేళ్లకు పైగా పెండింగ్‌లో ఉన్నాయని, తుమ్మిడిహట్టి ప్రాజెక్టు నిర్మాణానికి మళ్లీ కృషి చేస్తున్నామని, పూర్తి చేసి తీరుతామని చెప్పారు. రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలిందని, దీనికి మరమ్మతులు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు.

### మహిళలకు రూ.60 వేల కోట్లు..

మహిళలను కోటీశ్వరులుగా చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని, ఇందులో భాగంగా స్వయం సహాయక సంఘాలకు రూ.60 వేల కోట్ల మేర వడ్డీ లేని రుణాలు ఇచ్చామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ మహిళలు దేశ పారిశ్రామికరంగంలో కీలకంగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు.

### 67,763 ఉద్యోగాలు భర్తీ..

న్యాయపరమైన చిక్కులు లేకుండా ఉద్యోగాలు భర్తీ చేశామని సీఎం తెలిపారు. అత్యం త పారదర్శకంగా 67,763 ఉద్యోగాలను భర్తీ చేశామన్నారు. ఈ నెలలో టీజీపీఎస్సీ ద్వారా మరిన్ని నోటిఫికేషన్లు వస్తాయన్నారు. ఇందులో ఇంజినీరింగ్, పీసీబీ, అట వీ శాఖ, టౌన్‌ప్లానింగ్, విద్యాశాఖలో ఉద్యోగాల నోటిఫికేషన్లు రానున్నట్లు వివరిం చారు. ఉద్యోగాల నోటిఫికేషన్ల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని హామీ ఇచ్చా రు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ద్వారా విద్యావ్యవస్థ మరి బలోపేతం కానుందన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే 1,362 ప్రభుత్వ స్కూళ్లలో ప్రీ ప్రైమరీ తరగతులను ప్రారంభించామని, అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో బ్రేక్ ఫాస్ట్ అందిస్తున్నామని, జూనియర్ కళాశాల విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజనం అమలు చేశామని సీఎం పేర్కొన్నారు.

### ఇందిరమ్మ ఇండ్లకోసం రూ.22 వేల కోట్లు ఖర్చు..

ఇండ్ల కోసం 22వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని, 1.25లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించామని వివరించారు. ఈ సంవత్సరంలోనూ 3.50లక్షల ఇండ్లు మంజూరు చేశామన్నా రు. క్యూర్‌పరిధిలో లక్ష గృహాలను నిర్మిస్తామని సీఎం చెప్పారు.

# చీలిక దిశగా టీఎంసీ

(మొదటి పేజీ తరువాయి)

కారణం. పార్టీ అధినేత్రి, మాజీ సీఎం మమతా బెనర్జీకి ముఖ్య అనుచరులుగా పేరున్న నేతలు, ఎమ్మెల్యేలు తిరుగుబా టు బావుటా ఎగురవేయడం ఆమె తలనొప్పిగా మారింది. తాజాగా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారనే ఆరోపణల నేపథ్యంలో సాందీపన్ సాహా, రీతబ్రత బెనర్జీ అనే ఇద్దరు ఎమ్మెల్యేలపై ఆమె వేటు వేశారు. వారిద్దరినీ పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. మరోవైపు, కొన్నివా రాల నుంచి టీఎంసీ రెబల్ నేతలు, సుమా రు 50 మంది ఎమ్మెల్యేలు కోల్‌కతాలోని హోటల్‌లో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు.

### సమావేశానికి ఎమ్మెల్యేలు డుమ్మా

కోల్‌కతాలోని పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ నివాసంలో మంగళవారం ఆమె పార్టీ శాసనసభా పక్ష సమావేశం నిర్వహించగా 19 మంది ఎమ్మెల్యేలు మాత్రమే హాజరయ్యారు. ఒకరు కాదు.. ఇద్దరు కాదు.. ఏకంగా 61 మంది ఎమ్మెల్యేలు ఈ సమావేశానికి డుమ్మా కొట్టారు. వీరిలో సుమారు 50 మందికి పైగా ఎమ్మెల్యేలు అస్లీ తృణమూల్ అనే పేరుతో కొత్త రాజకీయ పార్టీ స్థాపించాలని ఉవ్విళ్లూరుతున్నట్లు పార్టీ పెద్ద ఎత్తున ప్రచారం నడుస్తున్నది.

# కర్ణాటక సీఎంగా నేడే డీకే ప్రమాణం

(మొదటి పేజీ తరువాయి)

ప్రియాంక్ ఖర్గే, యతీంద్ర, లక్ష్మీ హెబ్బాల్కర్‌లకు స్థానం దక్కే అవకాశం ఉంది. కాగా ఇద్దరు డిప్యూటీ సీఎంలుగా ఉండే అవకాశం ఉంది. కర్ణాటక 25వ ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ చేపట్టనున్న ఈ ప్రమాణ స్వీకారానికి పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. అగ్రనాయకులు, వీఐపీలు, వీవీఐపీలకు మాత్రమే ప్రవేశం కల్పించనున్నారు. బుధవారం సాయంత్రం 4.05 గంటలకు లోక్‌భవన్‌లో డీకే ప్రమాణం చేపడతారు. ప్రమాణ స్వీకారం అనంతరం డీకే శివకుమార్ లోక్ భవన్ నుంచి విధానసౌధ వరకు ఓపెన్‌టాప్ జీపులో రోడ్‌షో నిర్వహిస్తారు.

# మీ అయ్య జాగీరా?

## తెలంగాణలో పోటీ చేస్తా!

- నేనే తిరుగుతా.. జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లోనూ పోటీ
- బీఆర్‌ఎస్ ఏపీకి వస్తే స్వాగతించా.. రాహుల్, ప్రియాంక గాంధీ వయనాడ్ నుంచి, ఇందిరా గాంధీ మెదక్‌లో పోటీ చేయొచ్చు..
- 2 వేల మందితో పెట్టే సభకు అనుమతినివ్వరా?
- గద్దర్ బతికున్నప్పుడు మీరంతా ఎక్కడున్నారు?
- ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వెల్లడి



హైదరాబాద్, జూన్ 2 : 'తెలంగాణలో పోటీ చేస్తాం.. నేనే తిరుగుతా' అంటూ ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రకటించారు. తాను ఇప్పటివరకు నిర్ణయించుకోలేదని, మీరు అంటున్నారు గనుక చెబుతున్నా.. తెలంగాణలో జనసేన ఉంటుందని, మేం ఇక్కడ పోటీ చేస్తామని ప్రకటించారు. అవసరమైతే తెలంగాణలో తానే తిరుగుతానని, ప్రతి సమస్య మీద, అన్యాయంపై మాట్లాడతాన్నా రు. 'నా తెలంగాణ భారతదేశంలో అంతర్భా గం. ఇదేమైనా పాకిస్తానా? మీరు బెదిరిస్తే భయపడబోం.' అని చెప్పారు. ఈ మధ్యన కొందరు తనను హైదరాబాద్‌లో ఎలా అడు గు పెడతావ్.. ఇక్కడ నీకేం పని అని అడుగుతున్నారని, 'అసలు మీరెవర య్యా నన్ను బెదిరించడానికి..? బెదిరించే వాళ్ల అయ్య జాగీరా తెలంగాణ. మీ ఇష్టానికి మాట్లాడితే నేను భయపడాలా? నాపై దాడులు చేస్తామంటున్నారు కదా.. అందుకే నా అడ్రస్ తెలియాలనే ఇంటి వద్ద ప్రెస్‌మీట్ పెట్టా' అని పేర్కొన్నారు. తెలంగాణను వ్యతిరేకించిన వారే పదవుల్లో కూర్చొన్నారని, ఎమ్మె ల్యేలయ్యారని కీలక వ్యాఖ్యలు చేశారు. జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లోనూ జనసేన పోటీ చేస్తుం దని చెప్పారు. తెలంగాణపై తనకు ఎంతో ప్రేమ ఉందని, అది రాజకీయాలకు అతీతమైందన్నారు. తెలంగాణ ప్రజలు తనకు ఎన్నోసార్లు అండగా నిలిచారన్నారని తెలిపారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో పవన్ కళ్యాణ్ మాట్లాడారు. తాను రెండు వేల మందితో సభ పెట్టుకుంటానంటే దానికి అనుమతినివ్వకుంటే వారిని ఏమనాలని ప్రశ్నించారు. తెలంగాణలో తనకు అధికారంపైన ప్రేమలేదని, కేవలం మార్పుపైనే ప్రేమ ఉందన్నారు. 'ఇక్కడేమైనా నేను సీఎంను అవుతానా? ఆంధ్ర లోనే నాకు దిక్కులేదు. ఓ విశ్లేషకుడిపై కేసు లు పెడితే..ఆయనపై ఉన్న గౌరవంతో ఆ కేసులను ఉపసంహరించుకోవాలని నేనే చెప్పా'నన్నారు. ఆ తర్వాత కూడా ఆయన ప్రెస్ క్లబ్‌లో ప్రెస్‌మీట్ పెట్టి మరీ తనను తిట్టారని పేర్కొన్నారు. తనకు సమాజంలో గొడవలు రేపే ఇష్టం లేదని, అందుకే ఎన్నోసార్లు తగ్గి ఊరుకున్నానని ఆయన తెలిపా రు. తెలంగాణలో వచ్చే ప్రతి సమస్యకూ ఆంధ్రవాళ్లే కారణమా? ఇక్కడి కాంట్రాక్టర్లు ఏపీలో, అక్కడి కాంట్రాక్టర్లు తెలంగాణలో బాగానే ఉన్నారుగా అని అన్నారు.

### బెదిరింపులు..

తనకు తెలంగాణలో బెదిరింపుల కన్నా ఆంధ్రాలోనే బెదిరింపులు ఎక్కువ అని పవ న్ కళ్యాణ్ చెప్పారు. 'తెలంగాణ యువతకు అద్భుతమైన అవకాశాలు రావాలని కోరుకొనే వ్యక్తిని. ఆంధ్రాలో నన్ను తిరగనివ్వం అంటే వారాహికి మద్దతు ఇచ్చింది తెలంగాణ ప్రజలే.. తనకు ఎన్నో ఏళ్లుగా తెలం గాణ ప్రజలు అండగా నిలిచారు. జనసేనను తెలంగాణ నడిబొడ్డున ఏర్పాటు చేశాం. తెలంగాణలో పార్టీ బలోపేతం చేయాలని నన్ను నేతలు చాలా సార్లు అడిగారు, ఆంధ్రాలోనే అధికారం కోరుకోని వాడిని.. తెలంగాణలో అధికారం ఎందుకు కోరుతా ను?. అధికారంపై ప్రేమకాదు.. మార్పుపైనే నాకు ప్రేమ అని, తెలంగాణ ప్రజలకు ఆం ధ్రాపై విద్వేషం లేదు. తెలంగాణ ప్రజలు ద్వేషం పెంచుకుంటే ఒక్క ఏపీ వ్యక్తి కూడా ఇక్కడ ఉండేవారు కాదు. తెలంగాణ నలుమూలలు తిరిగిన వ్యక్తిని.. ఇప్పుడు నన్ను విమర్శించేవాళ్లు ఆదిలాబాద్ అడవుల్లో తిరగలేదు.. నేను తిరిగాను. నాపై ఈ విమర్శల వెనుక రేవంత్ రెడ్డి, కేసీఆర్ ఉన్నారని నేను అనుకోవడంలేదు. రాష్ట్రాల మధ్య పెచ్చుమీరుతున్న ప్రాంతీయ వాదంపై కేంద్ర ప్రభు త్వం దృష్టిపెట్టాలి. 2029 సాధారణ ఎన్నికల్లో బీజేపీ తమతో కలిసి వస్తుందో లేదో తెలియదని, జనసేన మాత్రం తెలంగాణలో పోటీ చేస్తుంది. ఇక్కడ నా పార్టీ అభ్యర్థులు గెలిస్తే చాలు' అని ఆయన అన్నారు.

# బరాబర్.. మా అయ్య జాగీరే!

- తెలంగాణపై మాటల తూటాలు
- మిస్టర్ పవన్ కల్యాణ్.. నవ నిర్మాణ సభ పేరుతో పీకేదేముంది
- తెలంగాణకు ఎప్పుడైనా మద్దతిచ్చావా?
- గద్దర్‌పై వ్యాఖ్యలా.. క్షమాపణలు చెప్పాలి
- పవన్ కళ్యాణ్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్



హైదరాబాద్, జూన్ 2 : తెలంగాణ మీ అయ్య జాగీరా అంటూ జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలకు తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్ ఇచ్చారు. 'మిస్టర్ పవన్ కళ్యాణ్.. తెలంగాణ బరాబర్ మా అయ్య జాగీరే. నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజల జాగిరే.. నీ అయ్య జాగిరి కాదు.. ఈ ప్రాంతం మా తండ్రి, తాతల జాగీరే'నని మంత్రి పొన్నం పేర్కొన్నారు. గాంధీభవన్‌లో మంగళవారం పొన్నం మీడియాతో మాట్లాడుతూ, ఏపీలోనే తనకు దిక్కులేదని పవన్ కళ్యాణే స్వయంగా అంగీకరించారన్నారు. తెలుగు రాష్ట్రాలు ప్రాంతాలుగా విడిపోయి 12 ఏళ్లయినా ప్రజలుగా కలిసి ఉండాలని కోరుకున్నామన్నారు. పవన్ అక్కడనే ఏమీ పీకలేదు.. తెలంగాణ నవ నిర్మాణం పేరుతో పవన్ కళ్యాణ్ తెలంగాణలో పీకేదేముందని మంత్రి పొన్నం ఘా టుగా వ్యాఖ్యనించారు. ముందు తెలంగాణ ప్రజలకు పవన్ కళ్యాణ్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. చనిపోయిన గద్దర్ గురించి మాట్లాడుతూ, నేను కారు కొనిచ్చా అని చెప్పాడని, తెలంగాణలో ఉన్న దళిత వర్గాలు ఆలోచన చేయాలన్నారు. పవన్ కొండగట్టు వస్తే తెలంగాణ గెస్ట్ గా ప్రొటోకాల్ ఇచ్చామని మంత్రి గుర్తుచేశారు.

### మమ్మల్ని గెలికితే ఊరుకోం..

పవన్ కళ్యాణ్ తెలంగాణకు రావడానికి వెళ్లడానికి ఎలాంటి అభ్యంతరాలు లేవని, కానీ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజే గెలికి నవ నిర్మాణం పేరుతో సభ పెడుతామంటే చూస్తూ ఊరుకునేది లేదని మంత్రి పొన్నం హెచ్చరించారు. తెలంగాణ ప్రజలు ఆంధ్ర ప్రజలను ఎప్పుడూ స్వాగితిస్తారని, మనం ప్రజాస్వామ్యంలోనే ఉన్నామన్నారు. పవన్ ఎప్పుడైనా తెలంగాణకు మద్దతు ఇచ్చారా..? తెలంగాణ అమరవీరులకు ఏనాడైనా అండ గా నిలిచారా..? అని మంత్రి పొన్నం ప్రశ్నించారు. 'ఆంధ్రాలో దిక్కు లేదు.. గతంలో ఒక్క సీటు రాలేదు. డిపాజిట్ గల్లంతు అయింది .. ఇప్పుడు పొత్తులో బీజేపీ, టీడీపీతో కలిసి జనసేన పోటీ చేస్తే గెలిచారు. నాకు ఆంధ్రా లోనే దిక్కు లేదు పవన్ కళ్యా ణ్ ఇక్కడ ముఖ్యమంత్రి అవుతారా..?' అని ఆయనే చెప్పారని మంత్రి ఎద్దేవా చేశారు. పవన్ కళ్యాణ్ గుజరాత్ లో పార్టీ పెట్టుకుంటే తమకు అభ్యంతరం లేదన్నారు.

### మేం అహంకారానికి వ్యతిరేకంగా పోరాడాం..

'మేము అహంకారానికి వ్యతిరేకంగా పోరాడం. మా మీద దురహంకారం, ఆదిపత్యం చెలాయించవద్దని కోరుకున్నాము. అదే ఆధిపత్యం తో పవన్ కళ్యాణ్ మాట్లాడుతున్నారు. రాజకీయంగా ప్రజాస్వామ్యంలో భారతదేశంలో తెలంగాణ అంతర్భాగమే. అనేక సందర్భాల్లో తెలంగాణవాళ్లు ఆంధ్రకి వెళ్తారు.. ఆంధ్రవాళ్ళు తెలంగాణకు వస్తారు. హైదరాబాద్‌ను పాకిస్తాన్ ఇండియా అన్న ట్టు మాట్లాడుతున్నారు. పాస్ పోర్ట్ తీసుకోవాలా..? అని అంటున్న పవన్ మీ మైండ్ సెట్ మార్చుకోండి. మీరు శాసనసభలో ఉన్నారు.. మీకు పార్లమెంట్ గురించి ఐడి యా లేదు. పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లు ఆమోదం పొందినప్పుడు నేను ప్రత్యక్ష సాక్షి. మీకు తెలిసి మాట్లాడుతున్నారా..? తలుపులు వేసి తెలంగాణ బిల్లు తెచ్చుకున్నారని మాట్లాడుతూ, పవన్ కళ్యాణ్ తెలంగాణపై అక్కసు కక్కుతున్నారు. మరోపక్క తెలంగాణ మీద ప్రేమ ఉంది అంటున్నారు... తెలంగాణకు మద్దతుగా ఎప్పుడైనా మాట్లాడారా..?. తెలంగాణ అమరవీరులు చనిపోతుంటే ఎప్పుడైనా సంఘీభావం తెలిపావా..? మీరు ధైర్యంగా ఉండండి పోరాడి తెలంగాణ తెచ్చుకోండి అని చెప్పావా..? అవహేళన చేశావు.. తెలంగాణ ఏర్పడితే 11 రోజులు అన్నం తినలేదు అని చెప్పిన వాడివి. తెలంగాణ ఏర్పా టును అవమానించిన వ్యక్తివి..మీరు మాట్లాడితే ఎట్లా..? రాజకీయంగా వక్ర భాష చెప్పే ప్రయత్నం చేస్తున్నారు ' అని పొన్నం మండిపడ్డారు.

'పవన్ కళ్యాణ్ పెయిడ్ ఆర్టిస్ట్. నా దగ్గర డబ్బులు ఉంటే నేను కూడా ఆయనకు పాత్రకు ఎంగేజ్ చేసి మాట్లాడించే అవకాశం ఉండేది. ఆయనకు వచ్చే చిట్టీలు బీజేపీ నుంచి వస్తున్నాయా, బీఆర్‌ఎస్ నుంచి వస్తున్నాయా తెలుస్తలేదు. చంద్రబాబు నాయు డు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకునే వాతావరణం కలుగజేస్తున్నాం. 2009, 2014 ఎన్నికలప్పుడు తిరిగితే జనం వస్తుండొచ్చు.

# మంచిర్యాలలో తెలంగాణ అమరవీరులకు ఘన నివాళి



## నిర్మల్ పోలీస్...మీ పోలీస్

- ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు
- జాతీయ జెండాను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,జూన్ 02(ప్రజాతీర్పు ):**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసు అధికారులు, సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ,రాష్ట్ర ఆవిర్భావం కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరులను స్మరించుకుంటూ వారి సేవలను కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. అంతకు ముందు జిల్లా పోలీసు కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) ఉపేందర్ రెడ్డి, జిల్లా పోలీస్ ఏ.ఆర్ హెడ్ క్వార్టర్స్ లో ఆర్.ఐ రామ్ నిరంజన్ రావ్ (అడ్మిన్) జాతీయ పథకాన్ని ఎగుర వేశారు. ఈ వేడుకల్లో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తో పాటు, అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి, నిర్మల్ డి ఎస్పీ శ్రీనివాస్, భైంసా ఏఎస్పీ సాయి కిరణ్ ఐపీఎస్, ఇన్స్పెక్టర్లు,ఆర్ ఐ లు,ఎస్సైలు, ఆర్.ఎస్.ఐ లు,పోలీసు సిబ్బంది, డి.పి.ఓ సిబ్బంది,హోం గార్డులు, తదితరులు పాల్గొన్నారు.

- అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం
- పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

**(వి, వెంకటేష్, ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జూన్ 2**

మంచిర్యాల,తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డులో ఉన్న తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి వారి త్యాగాలను,స్మరించుకున్నారు. అనంతరం మంచిర్యాల కలెక్టరేట్‌లో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎంపీ గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్, జిల్లా పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణ, మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన వెనుక విద్యార్థులు, యువత, ప్రజల త్యాగాలు, ఉద్యమ స్ఫూర్తి ఉన్నాయని అన్నారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల సేవలు, త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా ప్రజా



సంక్షేమం, సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ముందుకు సాగుతోందని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు. అనంతరం తెలంగాణ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం అందజేస్తున్న మోటారు వాహనాల (స్కూటీల) పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ గడ్డం వంశీకృష్ణ,లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవవేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్**

**(కపిల్ వాగ్మారే సిఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) జూన్ 2**

ఎందరో అమరుల త్యాగాల ఫలితం మూలంగాతెలంగాణ రాష్ట్రంఆవిర్భవించిందని. ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్,అన్నారు. మంగళవారం భైంసా ఏరియా ఆసుపత్రి లో నిర్వహించిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండా ఎగరవేసిన అనంతరం ఆయన మాట్లాడారు. అమరుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రం ఆవిర్భవించి 12సంవత్సరాలు పూర్తయిందని,రాష్ట్రం అభివృద్ధివైపు అడుగులు వేస్తుందన్నారు. ఆంధ్ర నాయకుల పాలనలో రాష్ట్రానికి అడుగడుగున అన్యాయం జరిగిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి ఏజెండాగా, ముందుకు సాగుతున్నారని ఆయన హయంలో రాష్ట్ర భరిత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైద్యులు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఆవిర్భావ వేడుకలు,భైంసాలోని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ నివాసంఎస్. ఎస్. జిన్నింగ్ ఫ్యాక్టరీ లో బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. బిజెపి పట్టణ అధ్యక్షులు రావుల రాము జాతీయ జెండాను ఎగవేశారు. వేడుకల్లో ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్,మున్సిపల్ చైర్మన్ తుమొల్ల దత్తాత్రి, కౌన్సిలర్లు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## సీపీఐ, సీపీఎం వైఖరిపై దేవన్న ప్రశ్నలు

**ప్రజా ఉద్యమాలు, కార్మిక సమస్యలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్**

**గోదావరిఖని, జూన్ 2, ( ప్రజా తీర్పు)**

దేశంలోని వామపక్ష రాజకీయాల ప్రస్తుత దిశ, ప్రజా ఉద్యమాల్లో కమ్యూనిస్టు పార్టీల పాత్రపై విప్లవ ఉద్యమాల మిత్రుడు దేవన్న పలు ప్రశ్నలు లేవనెత్తారు. సీపీఐ, సీపీఎం పార్టీలు నూతన ప్రజాస్వామిక విప్లవం, సోషలిజం లక్ష్యాల సాధనకు అనుసరిస్తున్న కార్యాచరణపై ప్రజలకు వివరణ ఇవ్వాలని కోరారు. ఈ మేరకు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, గతంలో దేశంలో సాయుధ పోరాట పరిస్థితులు లేవని వాదించిన వామపక్ష పార్టీలు ప్రస్తుతం కూడా ప్రజలు విప్లవానికి సిద్ధంగా లేరని చెబుతున్నాయని పేర్కొన్నారు. ఎన్నికల వ్యవస్థపై వివిధ వర్గాల్లో అనుమానాలు వ్యక్తమవుతున్న తరుణంలో పార్లమెంటరీ రాజకీయాల ద్వారా మార్పు ఎలా సాధ్యమవుతుందో స్పష్టం చేయాలని కోరారు. దేశంలో మార్క్సిజం, లెనినిజం, మావోయిజం సిద్ధాంతాలపై విస్తృత రాజకీయ ప్రచారం కనిపించడం లేదని దేవన్న అభిప్రాయపడ్డారు. ఎన్నికల సమయంలో వివిధ ప్రాంతీయ, జాతీయ పార్టీలతో పొత్తులు పెట్టుకోవడం వెనుక ఉన్న రాజకీయ వ్యూహాన్ని కూడా ప్రజలకు వివరించాలని అన్నారు. రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం ప్రజలను సమీకరించడంలో కమ్యూనిస్టు పార్టీలు ఆశించిన స్థాయిలో విజయవంతం కాలేదని పేర్కొన్న ఆయన, బీసీ జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ల అంశంపై కూడా బలమైన ఉద్యమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. మధ్య భారతంలోని ఆదివాసీ ప్రాంతాల్లో సహజ వనరుల వినియోగం, అడవుల నరికివేత వంటి అంశాలపై వామపక్షాలు మరింత గట్టిగా స్పందించాలని సూచించారు. సింగరేణి సంస్థలో శాశ్వత ఉద్యోగుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయిన నేపథ్యంలో కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం మరింత పోరాట పటిమ కనబర్చాలని కోరారు. యువత, రైతులు, అసంఘటిత కార్మిక వర్గాల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరం ఉందని దేవన్న అభిప్రాయపడ్డారు. దేశ ఆర్థిక విధానాలు, కార్పొరేట్ సంస్థల పెరుగుతున్న ప్రభావంపై కూడా వామపక్షాలు ప్రజల మధ్య విస్తృత చర్చను నిర్వహించాలని సూచించారు. విప్లవం, సోషలిజం, కమ్యూనిజం లక్ష్యాలు కేవలం సిద్ధాంత చర్చలకే పరిమితం కాకుండా ప్రజల సమస్యలతో మమేకమై కార్యాచరణ రూపంలో ముందుకు సాగాలని ఆయన పేర్కొన్నారు.



## కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా రాష్ట్రావిర్భావ వేడుకలు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,జూన్ 02(ప్రజాతీర్పు ):**

జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం తెలంగాణ 13 వ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా క్యాంపు కార్యాలయంలో పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. జాతీయ పతాకం ఆవిష్కరించి, జాతీయ గీతపాలన చేశారు. పలువురు పాఠశాలల విద్యార్థులకు ఈ సందర్భంగా కలెక్టర్ బహుమతులు పంచి, మిఠాయిలు అందించారు. అందరికీ రాష్ట్ర ఆవిర్భావ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు, క్యాంపు కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కళాకారుడు చింతకుంట్ల అనిల్ (సింగర్, డపిస్ట్)కి ఘన సన్మానం

**కూకట్పల్లి, జూన్ 02 (ప్రజాతీర్పు):**



కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ సీనియర్ సిటిజన్ పార్క్ వద్ద తెలంగాణ కళాకారుడు చింతకుంట్ల అనిల్ (సింగర్,డపిస్ట్) తెలంగాణ రాష్ట్ర సాధనలో తన వంతు ఆట,పాటలతో తెలంగాణ ప్రజలను చైతన్య పరుస్తూ, అనేక ప్రజా ఉద్యమాలలో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం రోజు ఆకాంక్ష ఫౌండేషన్ వ్యవస్థాపకులు సిహెచ్ వెంకట రామారావు, అంజిబాబు ఫౌండేషన్ ఫౌండర్ అండ్ సీఈవో నాగుల ఆంజనేయులు (అంజిబాబు) ఆధ్వర్యంలో పూల మొక్కను అందజేసి, ఘనంగా శాలువాతో సత్కరించారు.



## టేకులపల్లిలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

**(పానకంటి ఉపేందర్ రావుప్రజాతీర్పు టేకులపల్లి) జూన్ 02**

టేకులపల్లి కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం నందు నేడు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జాతీయ జండా ఆవిష్కరించి,జాతీయ గీతం మరియు తెలంగాణ రాష్ట్ర గీతం పాడి ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లక్కినేని శ్యామ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కాలే ప్రసాద్, ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్,కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమంలో మాజీ సర్పంచ్ క్రియాశీలక పాత్ర

**(కపిల్ వాగ్మారే సిఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) జూన్ 2**



తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో మాజీ సర్పంచ్ మెండే శ్రీధర్ తనదైన ముద్ర వేశారు. లోకేశ్వరం మండలానికి, చెందిన ఆయన,ఉద్యమ స్ఫూర్తిని గ్రామస్థాయికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించారు. ఉద్యమ నిధుల సేకరణ కోసం బిక్షాటన వంటి వినూత్న కార్యక్రమాలు చేపట్టారు. తెలంగాణ ఉద్యమం ఉధృతంగా సాగుతున్న సమయంలో నిర్వహించిన దీక్షా శిబిరాలు, అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు,ధూం-ధామ్ సాంస్కృతిక కార్యక్రమాలు మరియు శిక్షణా శిబిరాలకు ఆర్థికసహాయంఅందించడానికి శ్రీధర్ కృషి చేశారు. ప్రజల్లో తెలంగాణ ఆవశ్యకతపై చైతన్యం కల్పించడంలో ఆయన బిక్షాటన ఒక ముఖ్యమైన భాగంగా నిలిచింది. మిట్టపల్లి సురేందర్,అష్ట గంగాధర్‌లతో కలిసి పనిచేస్తూ,గ్రామాల్లో ధూం-ధామ్ కార్యక్రమాలు నిర్వహించి తెలంగాణ సంస్కృతి, భాష, ఆత్మగౌరవాన్ని ప్రజలకు చేరవేస్తూ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేశారు. యువత ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని ప్రోత్సహిస్తూ,వారిలో తెలంగాణ ఆత్మగౌరవ భావన పెంపొందించడానికి ఆయన కృషి చేశారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూన్ 2**

జగిత్యాల కలెక్టరేట్ లో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించగా రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మరియు పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ శాఖ మంత్రి మహ్మద్ అజహారుద్దీన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పోలీసు గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మరియు పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ శాఖ మంత్రి మహ్మద్ అజహారుద్దీన్ జిల్లా ప్రగతి సందేశం అందించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు విచ్చేసిన జిల్లా ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, పాత్రికేయసహోదరులకు, విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు. ఈ రోజు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జిల్లాలో వైభవంగా జరుపుకుంటున్న జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు. తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలో, ప్రపంచ స్థాయిలోనూ అగ్రస్థానంలో నిలిపేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్-2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. 2047 నాటికి భారతదేశ ముఖచిత్రాన్ని మార్చే గేమ్ ఛేంజర్ పాత్రలో తెలంగాణ కీలకంగా ఉండాలన్న సంకల్పం మాది. ఈ సంకల్పానికి దార్శనిక పత్రమే 'తెలంగాణ రైజింగ్ 2047'. ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అందించడమే పరిపాలన లక్ష్యం అని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పిన అడుగుజాడల్లోనే నడుస్తూ రాష్ట్రంలో ప్రజా పాలన సాగిస్తున్నాం. ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి సాధించడానికి, ప్రజలను భాగస్వాములుగా చేస్తూ ముందుకు సాగడానికి అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్, రేర్ అనే మూడు ప్రధాన ప్రాంతాలుగా గుర్తించాం.

**99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం :**



ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు మరింతగా చేరువ చేయాలనే సంకల్పంతో మార్చి 06,2026 నుంచి జూన్ 12, 2026 వరకు చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం జగిత్యాల జిల్లాలో విజయవంతంగా జరుగుతోంది.

**గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు:**

1. పరిశుభ్రత 2. పెండింగ్ ఫైల్స్ క్లియరెన్స్ 3. ఆరోగ్యం 4. రోడ్డు సేఫ్టీ(ూతీతీఅజవ-ూాశ్రీఅజవ) 5. సంక్షేమం, పిల్లల భద్రత,డ్రగ్స్ కు నో 6. రైతు సంక్షేమం 7. విద్య 8. యువత - క్రీడలు 9. మహిళలు 10. పర్యావరణం వంటి పది అంశాలతో కూడిన ఈ కార్యక్రమాలను అందరి భాగస్వామ్యంతో విజయవంతంగా నిర్వహిస్తున్నాము. రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో ముందుకు తీసుకువెళ్తున్న గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సర్వతోముఖాభివృద్ధికి నిర్మాణాత్మక సహకారం, సూచనలు అందిస్తున్న గౌరవ పార్లమెంటు సభ్యులకు, గౌరవ శాసన మండలి సభ్యులకు, గౌరవ శాసన సభ్యులకు, గౌరవ స్థానిక ప్రజా ప్రతినిధులకు, జిల్లా ఉన్నతాధికారులకు, పోలీస్ సిబ్బందికి, న్యాయాధికారులకు, ఉద్యోగులకు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులకు, స్వాతంత్ర్య సమరయోధులకు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు, జిల్లా ప్రజలకు, ప్రతి ఒక్కరికీ పేరు పేరునా.. హృదయపూర్వక వందనం తెలియజేస్తున్నాను.

**జై హింద్.. జై తెలంగాణ....**

అనంతరం జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ ఆధ్వర్యంలోని 735 స్వయం సహాయక సంఘాలకు 73 కోట్ల 50 లక్షల రూపాయలు, మెప్మా ఆధ్వర్యంలోని 46 స్వయం సహాయక సంఘాలకు 6 కోట్ల 9 లక్షల రూపాయల జంబో చెక్ అందించారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంస పత్రాలు అందించారు. పారిశుధ్య కార్మికులకు సేఫ్టీ కిట్స్ అందించారు. అంతకుముందు పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంగనభట్ల దినేష్, ఆర్డీవో లు, జగిత్యాల మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### జెండా ఆవిష్కరించిన రాష్ట్ర నాయకులు ప్రతాపరామకృష్ణ

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) జూన్ 2:**

వేములవాడలో బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో ప్రతాప రామకృష్ణ జెండా ఆవిష్కరించగా, భీమేశ్వర రిసార్ట్స్ వద్ద 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 12 జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్, రాష్ట్ర నాయకుడు ప్రతాప రామకృష్ణ, మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధికి బీజేపీకి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కుమ్మరి శంకర్, సంటి మహేష్, జిల్లా నాయకులు రేగుల మల్లికార్జున్, వైభవ్, బాలరాజ్, బోనాల శివ, కట్కం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్‌గా డా. గడ్డం శ్రీనివాస్

**(వినోద్, ప్రజా తీర్పు,మేడ్చల్ జిల్లా) జూన్ 02**

మేడ్చల్ జిల్లా జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డా. గడ్డం శ్రీనివాస్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మంగళవారం ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. జవహర్‌నగర్ ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, మాల సంక్షేమ సంఘం ప్రతినిధులు, కార్మిక సంఘాల నాయకులు మరియు సామాజిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై డా. గడ్డం శ్రీనివాస్‌ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డా. గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ముఖ్యంగా దళితుల అభ్యున్నతికి చేపడుతున్న కార్యక్రమాలను అట్టడుగు వర్గాల ప్రజలకు చేరేలా కృషి చేస్తానని తెలిపారు. ఎస్సీ వర్గాల విద్య, ఉపాధి, ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాలపై విస్తృత అవగాహన కల్పిస్తానని పేర్కొన్నారు. అదేవిధంగా సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, దళితుల సాధికారత కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని స్పష్టం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు దామాల ప్రభాకర్ రావు, మాజీ అధ్యక్షుడు కోళ్ల నాగరాజు, జనరల్ సెక్రటరీ జోరుక సారంగపాణి, వేల్పుల ప్రసాద్, డానియల్, రమణ, మధుసూదన్ రావు, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి దండ్ల మురళి, తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు వాసంశెట్టి శ్రీనివాసరావు తదితర నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జవహర్‌నగర్ ప్రాంతంలో జరిగిన ఈ సన్మాన కార్యక్రమం కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపడంతో పాటు దళిత వర్గాల సమస్యల పరిష్కారానికి మరింత బలమైన వేదికగా మారనుందని నాయకులు అభిప్రాయపడ్డారు..



## గ్రామ గ్రామాన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**(ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి)జూన్02:**

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలో గ్రామ గ్రామాన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అధికారులు ప్రజా ప్రతినిధులు, ఆయా రాజకీయ పార్టీల నాయకులు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ అమరవీరుల త్యాగాలను కొనియాడారు. ఎండపల్లి మండల తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఎడ్ల అనిల్ కుమార్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో దొండా కృపాకర్, మండల విద్యా వనరుల కేంద్రంలో విద్యాధికారి సముద్రాల హరికృష్ణ, వ్యవసాయ అధికారి కమల్ల మహేష్, అంబారిపేటలో మండల వైద్యాధికారి డా. లవ కుమార్, మారేడ్ పల్లిలో పశువైద్యాధికారి బూర మనోజ్ గౌడ్, వెల్గటూర్ పోలీస్ స్టేషన్ లో ఎస్సై పులిచెర్ల ఉదయ్ కుమార్, సెర్ప్ కార్యాలయంలో ఏపీఎం తులసిమాత లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే ఎండపల్లి మండల కేంద్రంలో ని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు గెల్లు చంద్రశేఖర్ యాదవ్, టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సింహాచలం జగన్ లతో పాటు గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మారం సునీత- జలంధర్ రెడ్డి, రాజారాంపల్లిలో సర్పంచ్ సంగ రమేష్ యాదవ్, కొత్తపేటలో సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి, గుల్లకోటలో గొల్లపెల్లి మల్లేశం గౌడ్ లతోపాటు అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్ లు తదితరులు జాతీయ పతాకావిష్కరణ చేశారు.

## రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు జిల్లా ప్రజా ప్రతినిధులు కేఎల్ఆర్

**(వై యాదగిరి ప్రజా తీర్పు మహేశ్వరం రిపోర్టర్) జూన్.2**



రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో జాతీయజెండాను ఎగరేసిన శ్రీధర్ బాబు అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకున్న ప్రభుత్వ పెద్దలు మంత్రితోపాటు జిల్లా ప్రజా ప్రతినిధులు సహా కేఎల్ఆర్ హాజరు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహా ప్రజా ప్రతినిధులు, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సహా జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం పేదల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు.

# పట్టణ బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**(నారుకట్ల మధు ప్రజా తీర్పు రాజన్న సిరిసిల్ల జిల్లా) జూన్ 2**



ఈ సందర్భంగా బిజెపి ఆధ్వర్యంలో మొదటగా పార్టీ ఆఫీసులో ప్రతాప రామకృష్ణ గారి చేతుల మీదుగా జెండా ఎగరవేసుకొని తదుపరి 12 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా 12 జాతీయ జెండాలను భీమేశ్వర రిసార్ట్స్ వద్ద బిజెపి కౌన్సిలర్స్ రాష్ట్ర నాయకులు ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ వందల మంది బలిదానాలతో ఏర్పడిన తెలంగాణను ఇప్పటివరకు స్వార్థపరుల చేతికి పగ్గాలు ఇవ్వడం జరిగింది రానున్న ఎన్నికలలో దేశం కోసం ధర్మం కోసం పాటుపడే బిజెపి నీ ఆదరించి తెలంగాణ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు కౌన్సిలర్ ముత్యం మాట్లాడుతూ ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త అంకితభావంతో తెలంగాణకు బిజెపి పగ్గాలు చేపట్టేలా ఉద్యమించాలని అన్నారు ప్రతాప రామకృష్ణ గారు మాట్లాడుతూ బిజెపి తెలంగాణ ఉద్యమంలో అంకితభావంతో నరేంద్ర మోడీ గారి సారథ్యం సుష్మా స్వరాజ్ గారి పోరాటం మరువలేనిది అన్నారు ప్రతి ఒక్కరు కూడా తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు కొరకు బిజెపి పార్టీని ఆదరించాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా అందరికి స్వీట్లు పంపిణీ చేసి ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కౌన్సిలర్ కుమ్మరి శంకర్ రాష్ట్ర ఒబిసి మోర్చా కార్యదర్శి సంటి మహేష్ మల్లేశం కృష్ణస్వామి, జిల్లా నాయకులు రేగుల మల్లికార్జున్ వైభవ్ బాలరాజ్ బండ మల్లేశం కౌన్సిలర్స్ మైలారం శ్రీనివాస్,, నాయకులు పిన్నింటి హనుమన్లు వివేక్ రెడ్డి బిల్లా కృష్ణ బోనాల శివ మామిండ్ల లక్ష్మీరాజశీ మల్లేశం యాదవ్ దూలేబషా కట్కం శ్రీనివాస్ నామాల శేఖర్ సగ్గు రాహుల్ పోతారం సాయి లాలా శేఖర్ నేరేళ్ల సాయి, కిరణ్ యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు

## వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్ మధు ఆధ్వర్యంలో పట్టణంలోని అమరవీరుల స్థూపం దగ్గర జెండా ఆవిష్కరణ

**(నారు కట్లమధు ప్రజా తీర్పు రాజన్న సిరిసిల్ల) జూన్ 2**



జిల్లాఈరోజు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్ మధు ఆధ్వర్యంలో పట్టణంలోని అమరవీరుల స్థూపం దగ్గర జెండా ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల ప్రజల చిరకాల వాంఛ తెలంగాణ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైందని సోనియాగాంధీ వల్లనే తెలంగాణ ఇవ్వడం జరిగిందని వారన్నారు.. టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 10 సంవత్సరాలు తెలంగాణ ఉద్యమకారులను మోసం చేసిన పార్టీ టిఆర్ఎస్ పార్టీ అని తెలంగాణ ఉద్యమకారుల కుటుంబాలను రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వారికి అండగా ఉండి శ్రీకాంతాచారి తల్లికి కార్పొరేషన్ లో పదవి ఇవ్వడం కానిస్టేబుల్ కిష్టయ్య కుటుంబాన్ని కూడా ప్రభుత్వం ఆదుకోవడం జరిగిందని వారు గుర్తు చేయడం జరిగింది... ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, నాయకులు చిలుక రమేష్, కూరగాయల కొమురయ్య, కౌన్సిలర్ లు తోటరాజు, కొండ శేఖర్ అన్నారం శ్రీనివాస్, ఇప్పపూల అజయ్, రామతీర్థపు హరీష్, కో ఆప్షన్ సభ్యులు పీర్ మహమ్మద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఖమ్మం గణేష్ ,వస్తాది కృష్ణ నాయకులు పులి రాంబాబు గౌడ్, ముప్పిడి శ్రీనివాస్ ముప్పిడి శ్రీధర్, దాడి మల్లేశం, జడల శ్రీనివాస్, కుతాడి రాజేశం, లింగంపల్లి కిరణ్, వరజి మల్లేశం తదితరులు ఉన్నారు..



## శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ

**(నారుకట్ల మధు ప్రజా తీర్పు రాజన్న సిరిసిల్ల జిల్లా) జూన్ 2**

ఎప్పుడు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం (02-06-2026) తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం భీమేశ్వర సదన్‌లో ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో) శ్రీమతి ఎల్. రమాదేవి గారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పతాకావిష్కరణ అనంతరం ఆలయ ఎస్పీఎఫ్ సిబ్బంది ఈవో గారికి గార్డ్ ఆఫ్ ఆనర్ అందజేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, పూలమాల సమర్పణ, హారతి కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, వేద పండితులు వేదాశీర్వచనాలు అందజేసి తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని, ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం నిర్వహించిన సభలో ఈవో శ్రీమతి ఎల్. రమాదేవి గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం జరిగిన ఉద్యమం, అమరవీరుల త్యాగాలు, రాష్ట్రం సాధించిన అభివృద్ధి గురించి వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రగతిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఆలయ ఉద్యోగులు, అర్చకులు, వేద పండితులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, ఉద్యోగులు, అర్చకులు, వేద పండితులు, ఎస్పీఎఫ్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## భైంసా జీన్నింగ్అండ్ ప్రెస్సింగ్ ఫ్యాక్టరీ లోఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**(కపిల్ వాగ్మారే సిఆర్ కే,ప్రజా తీర్పు భైంసా ) జూన్ 2**

ఈ రోజు స్థానిక భైంసా పట్టణంలోని భైంసా జీన్నింగ్ అండ్ ప్రెస్సింగ్ ఫ్యాక్టరీలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవశీ సందర్భంగా ప్రజా ట్రస్ట్ చైర్మన్ చేతుల మీదుగా జాతీయ జెండా ఆవిష్కరిస్తూ జాతీయ గీఆలాపన తరువాత,ప్రజాట్రస్ట్ చైర్మన్ మోహన్ రావుపటిల్,మాట్లాడుతూ,ఈరోజు1200 మంది అమరుల త్యాగాల ఫలితమే ఈ రోజు మన తెలంగాణ రాష్ట్రం వారి గురించి ఈ రోజు మనం జ్ఞాపకం చేసుకునే అవసరం ఎంతగానో ఉంది,కానీ మనం తెలంగాణ సాధించుకొని 12 సంవత్సరంలు,పూర్తి చేసుకొని 13వ సంవత్సరంలో అడుగుపెడుతున్నాం తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకున్నాం,కానీ గత మరియు ప్రస్తుత ప్రభుత్వల సరైన పాలనా తెలంగాణ ప్రజలకు అందివకపోవడం,అప్పుల కుప్పలుగా మారడంతో తెలంగాణ ప్రజలకు శాపంగా మారింది అని,కేంద్ర ప్రభుత్వము మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉద్యోగాల పేరుతో ఎన్నో హామీలు ఇచ్చారు.తెలంగాణలో ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేసి 2 లక్షల ఖాళీలను భర్తీ చేస్తామని చెప్పారు. కానీ ప్రభుత్వల వైపల్యాలద్వారా నిరుద్యోగులకుశాపంగామారడం జరుగుతుంది.యువతకు ఉద్యోగం,రైతుకు భరోసా పేదలకుసంక్షేమం అందినప్పుడే, తెలంగాణ ఉద్యమలక్ష్యాలుపూర్తిగా నెరవేర్చినట్లు అవుతుంది అనికార్యక్రమాన్ని ఉద్యేషించి మాట్లాడం జరిగింది.

## 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**(వి,వెంకటేష్, ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) జూన్ 2**



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బెల్లంపల్లి మండలం తాళ్లగురజాల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై పతాకావిష్కరణ చేసి ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే శ్రీ దుర్గం చిన్నయ్య, ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మాజీ ఎంపీపీలు గోమాస శ్రీనివాస్, పొట్లపల్లి సుభాష్ రావు, బిఆర్ఎస్ పార్టీ బెల్లంపల్లి మండల అధ్యక్షుడు సింగం గణేష్ గౌడ్, నియోజకవర్గ అధికార ప్రతినిధి కొమ్మెర లక్ష్మణ్, బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

- జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- లబ్ధిదారులకు పథకాల పంపిణీ
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ, రాజన్న సిరిసిల్ల జిల్లా) జూన్ 2 :**



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జిల్లా పోలీస్ భవన్ సమీపంలోని పరేడ్ గ్రౌండ్ లో మంగళవారం నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ముందుగా సిరిసిల్లలోని పాత బస్ స్టాండ్ సమీపంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తదితరులతో కలిసి నివాళు లర్పించారు. అనంతరం పరేడ్ గ్రౌండ్లో జాతీయ జెండాను ప్రభుత్వ విప్ ఆవిష్కరించి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా సందేశాన్ని వినిపించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. అటవీ శాఖ, డీఆర్డీఓ, పోలీస్ శాఖ, పౌర సంబంధాల శాఖల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్, ఎస్పీ పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా పర్యావరణ ఉత్సవాల కింద అటవీ శాఖ ఆద్వర్యంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే, అధికారులు మొక్కలు నాటారు.

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం త్యాగాల ఫలితం

- అవినీతి,నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రజలకు 24/7 అందుబాటులో ఉండి సేవలు అందిస్తాం
- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**(వి.వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) జూన్ 2**



రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని, ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షిస్తూ రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల ప్రజలకు,కార్యాలయ అధికారులకు, సిబ్బందికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు,ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం మనందరికీ గర్వకారణమైన రోజు అని అన్నారు.ఈ రాష్ట్ర సాధన కోసం ఎందరో చేసిన త్యాగాలు, పోరాటాలు, అంకితభావం ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు.ప్రతి సంవత్సరం జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటూ,రాష్ట్ర సాధన వెనుక ఉన్న మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించబడిందని తెలిపారు.వ్యవసాయం,విద్యవైద్యం,మౌలిక,సదుపాయాలు, పరిశ్రమలు తదితర రంగాల్లో రాష్ట్రం ముందడుగు వేసిందన్నారు.ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడటం తో పాటు సామాజిక సామరస్యం, శాంతిభద్రతలు కూడా,బలోపేతమయ్యాయని పేర్కొన్నారు.రాష్ట్ర అభివృద్ధి అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని,ప్రతి పౌరుడు తన బాధ్యతను గుర్తించి కష్టపడి పనిచేసినప్పుడే రాష్ట్రం మరింత పురోగతి సాధిస్తుందని అన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రజలు,అధికారులు, ఉద్యోగులు అందరూ సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం, ఉందన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో తెలంగాణ పోలీసు శాఖ గత మూడు దశాబ్దాలుగా ఎంతో అంకితభావంతో పనిచేస్తోందన్నారు. ఒకప్పుడు సమస్యాత్మక ప్రాంతాలుగా భావించిన అనేక ప్రాంతాల్లో ప్రస్తుతం ప్రశాంత వాతావరణం నెలకొన్నదని,తెలిపారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలు లేకుండా పగలు,రాత్రి స్వేచ్ఛగా సంచరించే పరిస్థితులు ఏర్పడ్డాయని,ఇది పోలీసు శాఖ నిరంతర కృషి ఫలితమని,పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు.అవినీతి, నిర్లక్ష్యానికి ఎట్టి పరిస్థితుల్లోనూ తావివ్వకుండా పారదర్శకంగా విధులు నిర్వహిస్తామని చెప్పారు.ప్రజల భద్రత,సంక్షేమం కోసం 24/7 అందుబాటులో ఉంటూ సేవలందించేందుకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని అన్నారు.విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన సేవా పతకాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ కె.శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ రమేష్,మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్,ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్,ఏవో శ్రీనివాస్,ఇన్‌స్పెక్టర్లు, సీఐలు, వివిధ విభాగాల అధికారులు, ఎస్ఐలు,సిబ్బంది, సీపీఓ సిబ్బంది, స్పెషల్ పార్టీ మరియు ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఖానాపూర్ లో ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన రాజుర సత్యం

**ఖానాపూర్,జూన్ 2(ప్రజా తీర్పు ప్రతినిధి):**



నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని జేకే నగర్ కాలనీకి చెందిన అడ్లగట్ల ఉమా నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమానికి నిర్మల్ జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు,మాజీ మున్సిపల్ చైర్మన్,11వ వార్డు కౌన్సిలర్ రాజుర సత్యం ముఖ్య అతిథిగా హాజరై,ఇంటిని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సహకారంతో పట్టణంలో మొదటి ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవం జరిగిందని హర్షం వ్యక్తం చేశారు.సొంత స్థలం ఉండి ఇల్లు లేని నిరుపేదల కలలను నెరవేర్చడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని, త్వరలోనే రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ చేపడుతామని తెలిపారు.అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు నేరుగా ఇంటి వద్దకే అందుతాయన్నారు.ఇండ్ల పంపిణీ విషయంలో దళారులను నమ్మి మోసపోవద్దని, అధికారులే స్వయంగా లబ్ధిదారుల వద్దకు వచ్చి వివరాలు సేకరిస్తారని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కంఠం రవి, ఎంసీ గంగాధర్, కమల్ రాజ్, అనూష, చంద్రకళ, వార్డు ఆఫీసర్ రామకృష్ణ, మున్సిపల్ అధికారులు రాహుల్, రాజు, శ్యామల, హర్ష తదితరులు పాల్గొన్నారు.



## సమాజ హితమే లక్ష్యంగా సమతా గ్రంథాలయం

- డిప్యూటీ కమిషనర్ ప్రశంసలు..

**గోదావరిఖని, జూన్ 2 ,(ప్రజా తీర్పు)**

సమాజ అభివృద్ధి, యువత జ్ఞాన వికాసమే లక్ష్యంగా సేవలందిస్తున్న సమతా గ్రంథాలయం పనితీరు అభినందనీయమని రామగుండం డిప్యూటీ కమిషనర్ నాయన వెంకటస్వామి ప్రశంసించారు. మంగళవారం ఇందిరమ్మ ఇండ్ల వెరిఫికేషన్ లో భాగంగా 33 వ డివిజన్లో సందర్శించిన ఆయన, సమతా గ్రంథాలయ నిర్వాహకులు దుర్గం ప్రమీల, నగేష్‌ల సేవాభావాన్ని కొనియాడారు.ప్రభుత్వ సహాయం లేకుండానే సొంత ఖర్చులతో గ్రంథాలయాన్ని నిర్వహిస్తూ యువతకు విజ్ఞానాన్ని అందిస్తున్న తీరు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. సమాజ శ్రేయస్సు కోసం చేపడుతున్న కార్యక్రమాలు మరెందరికో స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని అన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయ నిర్వాహకుడు నగేష్ మాట్లాడుతూ, దాతలు మరియు ప్రభుత్వం సహకరిస్తే నిరుద్యోగ యువత, మహిళలకు ఉపాధి కల్పించే విధంగా పలు నైపుణ్య శిక్షణా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. కుట్టు మిషన్, ఎంబ్రాయిడింగ్ వంటి స్వయం ఉపాధి కోర్సులతో పాటు ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా ఏఐ (కూ×) కంప్యూటర్ స్కిల్స్, స్పోకెన్ ఇంగ్లీష్, ఇంటర్వ్యూ నైపుణ్యాలపై ప్రత్యేక శిక్షణ అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. గ్రంథాలయాలను నేటి తరం యువతను ఆకర్షించేలా ఆధునీకరించాల్సిన అవసరం ఉందని డిప్యూటీ కమిషనర్ సూచించారు. పుస్తక పఠనంతో పాటు డిజిటల్ జ్ఞానాన్ని అందించే కేంద్రాలుగా గ్రంథాలయాలు మారాలని అభిప్రాయపడ్డారు. సమతా గ్రంథాలయానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్, బిల్ కలెక్టర్, ఈదునూరి మల్లేశం, పలువురు ప్రముఖులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.


## సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన ఖానాపూర్ బార్ అసోసియేషన్

**ఖానాపూర్,జూన్ 2(ప్రజా తీర్పు ప్రతినిధి):**

న్యాయవాదుల భద్రత, గౌరవం, విధి నిర్వహణకు రక్షణ కల్పించే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం న్యాయవాదుల పరిరక్షణ చట్టాన్ని అమలు చేయడాన్ని స్వాగతిస్తూ నిర్మల్ జిల్లా ఖానాపూర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ, న్యాయవాదులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు,వారి వృత్తిపరమైన విధులను నిర్భయంగా నిర్వహించేందుకు ఈ చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.న్యాయవాదుల సంక్షేమం, భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ ఈ చట్టాన్ని తీసుకువచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖానాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మట్టేరి రాజశేఖర్,ఏజీపీ అసిఫ్ అలీ,రాజురా సత్యం, పసుల రాజలింగం, బక్కశెట్టి కిషోర్, శివకుమార్, షబ్బీర్ పాషా, షేక్ ఖదీర్, నరేంద్రనాథ్, భూమి రవి, వి. రాజశేఖర్, ఆర్. రాజశేఖర్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## పటాన్ చేరు లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు అమరవీరులకు ఘన నివాళి

**పటాన్ చేరు, జూన్ 2 (ప్రజాతీర్పు)**



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకుని పటాన్ చేరు డివిజన్ పరిధిలోని జాతీయ రహదారి సమీపంలో గల తెలంగాణ అమరవీరుల స్తూపానికి పటాన్ చేరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పోలీస్ స్టేషన్ సమీపంలో బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు కెసిఆర్ నాయకత్వంలో 14 సంవత్సరాలు మలిదశ ప్రత్యేక తెలంగాణఉద్యమం చేపట్టి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ ఆకాంక్షలు సాకారం చేశారని అన్నారు. తెలంగాణ ఏర్పడిన నాటి నుండి నేటి వరకు పటాన్ చేరు నియోజకవర్గాన్ని అభివృద్ధి సంక్షేమ రంగాలలో నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు, బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.



## తెలంగాణ ఆకాంక్షలు నెరవేరలేదు..

- సామాజిక, ఆర్థిక తెలంగాణ కోసం మరో పోరు అవసరం
- సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**గోదావరిఖని, జూన్ 2 ( ప్రజా తీర్పు):**

సకల జనుల సమ్మె, అమరవీరుల త్యాగాలు, ప్రజల పోరాటాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని, అయితే రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో పాలకులు విఫలమయ్యారని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోసిక మోహన్, గౌతం గోవర్ధన్, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) కేంద్ర ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కె. స్వామి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం గోదావరిఖనిలోని భాస్కర్‌రావు భవన్‌లో సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం 1969 ఉద్యమం నుంచి మలిదశ ఉద్యమం వరకు అనేక మంది విద్యార్థులు, యువకులు, ఉద్యమకారులు ప్రాణత్యాగాలు చేశారని గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణ సాధనలో సిపిఐ కీలక పాత్ర పోషించిందని, జాతీయ స్థాయిలో తెలంగాణకు మద్దతుగా తీర్మానాలు చేయించడంతో పాటు ఉద్యమాల్లో ప్రత్యక్షంగా పాల్గొని ప్రజా సంఘాల ద్వారా విస్తృత పోరాటాలు నిర్వహించిందన్నారు. మిలియన్ మార్చ్, సకల జనుల సమ్మె, ఉద్యోగుల సమ్మెలు తెలంగాణ ఉద్యమాన్ని ఉధృతం చేసి రాష్ట్ర సాధనకు దోహదపడ్డాయని తెలిపారు. రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు గడిచినా నిరుద్యోగ యువత, కార్మికులు, సాధారణ ప్రజలకు ఆశించిన ప్రయోజనాలు అందలేదని విమర్శించారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం సాగిన ఉద్యమ ఫలాలు ప్రజలకు చేరకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడిందని ఆరోపించారు. లక్షల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని విమర్శించారు. ప్రభుత్వాలు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు ఇప్పటికీ పూర్తి స్థాయిలో న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సామాజిక, ఆర్థిక తెలంగాణ సాధన కోసం మరో దశ పోరాటానికి ప్రజలు, కార్మికులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సిపిఐ నగర కార్యదర్శి కె. కనకరాజ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మార్కాపురి సూర్య, తాళ్లపెల్లి మల్లయ్య, తొడుపునూరి రమేష్ కుమార్, రెణికుంట్ల ప్రీతం, అసాల రమ, దుబాసి రేణుక, సిరిసిల్ల మల్లేష్, గంగారపు చంద్రయ్య, అసాల నవీన్, జెర్రీ, పోతుల దేవయ్య, వై. లెనిన్, జనగామ జగదీశ్వర్, జగన్, నాగరాజ్, గుంపుల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

- ఉద్యమకారులకు సన్మానం..
- హామీలు అమలు చేయాలని డిమాండ్

**దుర్గం నగేష్ ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్, జూన్ 2**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దకాల్వల గ్రామ బస్టాండ్ వద్ద తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో మంగళవారం జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జిల్లా బాధ్యులు సలేంద్ర కొమురయ్య యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న సుమారు 50 మంది ఉద్యమకారులను శాలువాలతో సన్మానించి ఘనంగా గౌరవించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సలేంద్ర కొమురయ్య యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమకారులు ఎన్నో త్యాగాలు చేశారని, జైలు శిక్షలు అనుభవించి తమ జీవితాలను పణంగా పెట్టారని గుర్తు చేశారు. రాష్ట్రం ఏర్పడిన అనంతరం కూడా ఉద్యమకారులకు తగిన గుర్తింపు, సంక్షేమ పథకాలు అందకపోవడం విచారకరమని అన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలం, పెన్షన్ కల్పిస్తామని ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలుకు నోచుకోలేదని విమర్శించారు. గత ప్రభుత్వంతో పాటు ప్రస్తుత ప్రభుత్వం కూడా ఉద్యమకారుల సంక్షేమంపై ఆశించిన స్థాయిలో చర్యలు చేపట్టలేదని పేర్కొన్నారు. తెలంగాణ సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులకు గౌరవప్రదమైన జీవనం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఉద్యమకారులకు 250 గజాల స్థలం, పెన్షన్ మంజూరు చేసి వారి సేవలకు తగిన గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. హామీల అమలులో జాప్యం కొనసాగితే తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా ఇన్‌చార్జ్ హారికరావు, మంథని ఇన్‌చార్జ్ బొల్లం భూమేష్, బొంగోని శంకరయ్య గౌడ్, సిహెచ్ హనుమాన్లు, కలువల మహేష్, దేవానంది లక్ష్మయ్య, గడ్డం నరసింగం, కలువల తిరుపతి, కలువల రవీందర్, కొమ్ము మల్లేశం, ఊరడి లక్ష్మయ్య, బి. మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## గొల్లపల్లి బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో 12 వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

**(దండే భూమన్న ప్రజా తీర్పు మంచిర్యాల జిల్లా ప్రతినిధి) జూన్ 02**

నెన్నల మండలంలోని గొల్లపల్లి గ్రామంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ గ్రామ అధ్యక్షుడు లింగంపల్లి రాజం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు ,ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాడి లక్ష్మి ఉప సర్పంచ్ వేల్పుల మొగిలి, బి ఆర్ ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు లింగంపల్లి రాజేష్ ,మాజీ సర్పంచ్ తిరుపతి గౌడ్, మాజీ ఉప సర్పంచ్ జాడి నారాయణ, వార్డు సభ్యులు బోర్లకుంట రాజేష్, ధర్మరాజుల భీమయ్య ,బి ఆర్ ఎస్ నాయకులు ఇందురి సురేష్, బుద్దర్ది పోశం, పొన్నల కమలాకర్, వెంకటేష్ ,జాడి శ్రీను, భూమయ్య, వెల్పుల శ్రీను, సురేష్, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## బాసర ట్రిబుల్ ఐటీకి శనిగరం విద్యార్థుల క్యూ

- సీట్లు సాధించిన 15 మంది విద్యార్థులు
- విద్యార్థులను సన్మానించిన గ్రామస్తులు
- నగదు బహుమతి అందజేసిన ప్రధానోపాధ్యాయురాలు-సరళ

**కోహెడ, జూన్ 2 (ప్రజాతీర్పు)**




ఇటీవల ప్రకటించిన బాసర ట్రిబుల్ ఐటీ సీట్లలో సిద్దిపేట జిల్లా కోహెడ మండలం శనిగరం ఉన్నత పాఠశాలకు చెందిన 15 మంది విద్యార్థులు సీట్లు సాధించి జిల్లా లోనే అత్యధిక ట్రిబుల్ ఐటీ సీట్లు సాధించిన పాఠశాలగా ఖ్యాతి గడించింది. పాఠశాల చరిత్రలోనే 15 ట్రిబుల్ ఐటీ సీట్లు సాధించడం ఇదే ప్రథమం. సీట్లు పొందిన వారిలో కె సంజన టి శ్రీనిధి టి అక్షయదుర్గ ఎం అభినవ్ ఎస్ సిరి డి సాయి చైతన్య డి అంకిత టి రంజిత్ కుమార్ బి సాయిచరణ్ బి వర్షిత జే నక్షత్ర సిహెచ్ అంజలి జి కావ్యశ్రీ బి నవతేజ్ కె హన్సికలు బాసర ట్రిబుల్ ఐటీ సీట్లు సాధించిన విద్యార్థులలో ఉన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో గ్రామ సర్పంచ్ లింగంపల్లి లక్ష్మయ్య, ఉపసర్పంచ్ పెరిక బుచ్చయ్య, ఉపాధ్యాయులు, తదితరులు విద్యార్థులను శాలువాలు, మెమొంటోలతో సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మానువాడ సరళ ఎస్ఎస్సి ఫలితాలలో 579 మార్కులతో ప్రథమ స్థానాన్ని సాధించిన కడవ సంజనకు 3000/- ద్వితీయ స్థానాన్ని సాధించిన ఠాకూర్ శ్రీనిధికి 2000/- తృతీయ స్థానంలో నిలిచిన తూప్కారి అక్షయ దుర్గ, సనుఫా తబసమ్ లకు ఒక్కొక్కరికి 1000/- చొప్పున నగదు బహుమతిని అందజేశారు. గ్రామ సర్పంచ్ లింగంపల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ జిల్లాలోనే అత్యధిక ట్రిబుల్ ఐటీ సీట్లు సాధించడంలో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి, శిక్షణను ఇచ్చిన ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయ బృందానికి, ట్రిబుల్ ఐటీ సీట్లు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఏపిసి చైర్మన్ సిరికొండ శ్యామల ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు సిఆర్పిలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





## నెన్నెల సామూహిక గృహప్రవేశాలకు హాజరైన బొమ్మెన హరీష్ గౌడ్

- బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశాల మేరకు, నెన్నెల మండల కేంద్రంలో సామూహిక గృహప్రవేశాల కార్యక్రమం ఘనంగా నిర్వహణ

**(దండే భూమన్న ప్రజా తీర్పు మంచిర్యాల జిల్లా ప్రతినిధి) జూన్ 02**

నెన్నెల మండలంలోని గ్రామపంచాయతీలలో నిర్వహించిన "సామూహిక గృహప్రవేశాల కార్యక్రమంలో జిల్లా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ బొమ్మెన హరీష్ గౌడ్ , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గట్టు మల్లేష్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని రిబ్బన్ కట్ చేసి లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశాలు నిర్వహించారు గృహప్రవేశం జరిగిన ఇళ్లను మామిడి తోరణాలు, పూల అలంకరణలు, రంగవల్లులు, రిబ్బన్లతో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది అనంతరం..... లికాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేస్తూ గృహ నిర్మాణ రంగానికి ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ వసతి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు ఈ సందర్భంగా లబ్ధిదారులు తమ సొంత ఇంటి కల నెరవేరినందుకు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అబ్దుల్ హై,నెన్నెల మండల యూత్ అధ్యక్షులు కంపేల రాజశేఖర్ ,కాంగ్రెస్ పార్టీ ఐఎన్టీయూసీ జిల్లా సెక్రటరీ సుంకరి శ్రీనివాస్ , గురునాథం మల్లా గౌడ్ ,గడ్డం సాంబ మూర్తి గౌడ్,తోట శ్రీనివాస్ ,గట్టు భాణేష్ ,గడ్డం పెంటా గౌడ్ గడ్డం శ్రీనివాస్ గౌడ్ ,,యువకులు నారా మల్లేశ్, కొండు రాహుల్,మిట్ట వెంకటేష్ ,పుప్పాలచిరంజీవి, హరికృష్ణ,, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బౌరంపేట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పాక్స్) కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు.

**దుండిగల్, జూన్ 2 (ప్రజా తీర్పు)**



సర్కిల్ బౌరంపేట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పాక్స్) కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు జరిగాయి. కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించిన పాక్స్ చైర్మన్ మిద్దల బాల్ రెడ్డి . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014లో భారతదేశపు 29వ రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడటాన్ని స్మరించు కుంటుందని, స్వయం పాలన, సాంస్కృతిక గుర్తింపు మరియు సమ్మిళిత అభివృద్ధి కోసం తెలంగాణ ప్రజలు సాగించిన ఆకాంక్షలు, త్యాగాలు మరియు ప్రజాస్వామ్య పోరాటానికి ఈ దినం ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు బుచ్చిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు ఎస్.వి సురేందర్ రెడ్డి, ధర్మా రెడ్డి, వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్, పాక్స్ డైరెక్టర్లు సర్గారి భీమ్, సత్తి రెడ్డి, వార్డు ప్రెసిడెంట్ మన్నే శేఖర్, సిఈఓ అసాద్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## బోడుప్పల్ సర్కిల్‌లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**బోడుప్పల్ సర్కిల్ /జూన్ 2 ( ప్రజాతీర్పు )**

లిమల్కాజ్గిరి కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా బోడుప్పల్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి మల్కాజ్గిరి జిల్లా డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిందని పేర్కొన్నారు. అమరుల త్యాగఫలంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి పథంలో నడిపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నర్సింహా రెడ్డి, మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఉత్సాహభరిత వాతావరణంలో జరుపుకుంటూ రాష్ట్ర అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని నాయకులు పిలుపునిచ్చారు.

## సరదా ఈత ప్రాణం పోయే యువకుడు మృతి

**హుస్నాబాద్ జూన్02 ప్రజా తీర్పు**



సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో గల ఎల్లమ్మ చెరువులో ఈత కొట్టేందుకు వెళ్లిన యువకుడు మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. కరీంనగర్ జిల్లా పచ్చునూరు గ్రామానికి చెందిన దాసారపు కార్తీక్ (25) హుస్నాబాద్ పట్టణంలోని నూతనంగా నిర్మితమవుతున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనుల నిమిత్తం వచ్చినట్లు పేర్కొన్నారు. కాగా మంగళవారం స్నేహితులతో కలిసి చెరువులోకి దిగగా, నీటి లోతు ఎక్కువగా ఉండడంతో మునిగిపోయినట్లు చెప్పారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్థానికుల సహాయంతో వెలికి తీశారు. దీంతో కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.

# 12 వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక

**(దండే భూమన్న ప్రజా తీర్పు మంచిర్యాల జిల్లా ప్రతినిధి) జూన్ 02**



మంచిర్యాల జిల్లా కేంద్రంలోని 51 వ డివిజన్ లక్ష్మి నగర్ కాలనీలో 12 వా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికన్న ముందు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జై తెలంగాణ జోహార్ తెలంగాణ అమర వీరులకు అని పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక, సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మరియు బీసీ సంఘాల నాయకుడు గజెల్లి వెంకటయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అయ్యి 12 సంవత్సరాలు గడుస్తున్నా ఈరోజు వరకు కూడా తెలంగాణ లో సీమాంధ్ర పెట్టుబడు దారుల ఆధిపత్యం కొనసాగించడానికి ప్రయత్నాలు చేస్తున్నారని , తెలంగాణ ప్రజల అస్తిత్వాన్ని , ఆత్మ గౌరవాన్ని దెబ్బ తీసే విధంగా సీమాంధ్ర పార్టీలు తెలంగాణ ప్రజలను రెచ్చ గొడుతున్నారని రెండు రాష్ట్రాలుగా విడిపోయిన తెలంగాణ–సీమాంధ్ర ప్రజలు కలిసే ఉంటున్నారనే విషయాన్ని ఆంధ్ర పాలకులు విస్మరిస్తున్నారని 10 సంవత్సరాల కాలం నుండి సీమాంధ్ర అమరావతి లో రాజధాని నిర్మాణం చేయడానికి చేతగాని ఆంధ్ర పాలకులు తెలంగాణ పునర్నిర్మాణం పేరుతో తెలంగాణ లో ద్వేషాలను రెచ్చగొట్టే విధానాలకు స్వస్తి చెప్పాలని ఆంధ్ర పాలకులను హెచ్చరించారు . తెలంగాణ లోని మేధావుల పై , మీడియా పై సీమాంధ్ర పాలకులు అక్రమ కేసులు బనాయించి ఆంధ్ర పాలకులు చేస్తున్న అవినీతి అక్రమాలను ప్రశ్నిస్తున్న తెలంగాణ ఉద్యమ కారుల పై తప్పుడు ప్రచారాన్ని వెంటనే మానుకోవాలని ఆంధ్ర పాలకులకు హిత బోధ చేసారు. అదే విధంగా తొలి దశ – మలి దశ తెలంగాణ ఉద్యమం లో వేలాది మంది ఉద్యమ కారులు ఆత్మ బలిదానాలు చేసుకున్నారని వారి బలి దానాల పునాదుల పైననే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం రాజ్యంగా బద్ధంగా ఏర్పాటు అయినదనే విషయాన్ని ఆంధ్ర పాలకులు గుర్తు ఎరుగాలని సూచించారు. ఇప్పటికైనా సీమాంధ్ర పాలకులు తెలంగాణ రాష్ట్రం పై ఆధిపత్యం చెలాయించే విధానానికి స్వస్తి చెప్పాలని తెలంగాణ ప్రజల అస్తిత్వాన్ని , ఆత్మ గౌరవాన్ని దెబ్బ తీసే విధంగా వ్యవహరించే విధానాలకు స్వస్తి పలకాలని లేని యెడల గతంలో మాదిరిగానే ఇడ్లీ సాంబార్ గో బ్యాక్, ఆంధ్ర గో బ్యాక్ అనే ఉద్యమం పురుడు పోసుకుంటదని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, గౌరవ అధ్యక్షులు రాళ్లబండి రాజన్న , ప్రధాన కార్యదర్శి పూదరి నర్సయ్య, కార్యదర్శి ఏ రాజేశం , నాయకులు చిప్ప రామస్వామి , జి రాజిరెడ్డి , రాజన్న గౌడ్, జి లక్ష్మణ్ , బాపు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందరికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు.



## జానపద గాయనీ చుంచు నాగవ్వకు సన్మానం

- ఘనంగా సన్మానించిన మాజీ మంత్రి కేటీఆర్
- తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మట్టి గొంతుకకు అరుదైన గౌరవం

**(ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి), జూన్ 02:**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో మట్టి గొంతుకకు అరుదైన గౌరవం లభించింది. జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామానికి చెందిన చుంచు నాగవ్వ పాడుతున్న జానపద పాటలు ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొంది, సామాజిక మాధ్యమాల్లో కొన్ని మిలియన్ల అభిమానుల మన్ననలు అందుకుంటూ ముందుకు సాగుతున్నాయి. ఈ సందర్భంగా నాగవ్వ ప్రతిభను గుర్తించిన రాష్ట్ర మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలకు చుంచు నాగవ్వ ను ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. అనంతరం నాగవ్వ మాట్లాడుతూ ధర్మపురి నియోజకవర్గ ప్రజల ఆశాజ్యోతి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రోత్సాహంతో జగిత్యాల జిల్లాలో నాలాగే చాలామంది సీనియర్ కళాకారులు గా ఎదిగారని, నాలాంటి కళాకారులను గుర్తించినందుకు కేటీఆర్ కు ధన్యవాదాలు తెలిపారు. సన్మానం సందర్భంగా నాగవ్వ కేటీఆర్ పై పాడిన పాటకు సన్మాన సభలోని జనాలు ఆనందోత్సాహాలతో చిందులు వేశారు. ఈ కార్యక్రమంలో గాయకులు దేశపతి శ్రీనివాస్, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు. పొన్నాల లక్ష్మయ్య, మహమూద్ అలీ, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, నాయకులు ఎర్రోళ్ల శ్రీనివాస్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, తుల ఉమ, రఘువీర్ సింగ్. జానపద గాయనీలు ఊషక్క,బిక్షమ్మ, కనుకవ్వ, లక్ష్మక్క తదితరులు పాల్గొన్నారు.

## కన్నాల గ్రామంలో బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**మంథని, జూన్-02(ప్రజాతీర్పు)**



మంథని మండలం కన్నాల గ్రామంలో ఇటీవల మరణించిన బడికెల తార చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మంథని మాజీ శాసనసభ్యులు పుట్ట మధూకర్.. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న ముస్కుల మణెమ్మను పరామర్శించి ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. చికిత్సకు సంబంధించిన వివరాలు తెలుసుకొని కుటుంబ సభ్యులతో మాట్లాడారు.



## అశ్వారావుపేటలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**భద్రాద్రి కొత్తగూడెం రూరల్, జూన్ 2(ప్రజా తీర్పు )**

మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అశ్వారావుపేట మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరావు హాజరై ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించి, అనంతరం బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ?ఈ సందర్భంగా మెచ్చా నాగేశ్వరావు మాట్లాడుతూ.. ఆరు దశాబ్దాల పాటు ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం సాగిన ఉద్యమ ఫలితంగా ఏర్పడిన తెలంగాణ నేడు అభివృద్ధి పథంలో దూసుకుపోతోందన్నారు. బీఆర్ఎస్ పార్టీ తొమ్మిదిన్నర సంవత్సరాల పాలనలో రాష్ట్రం అభివృద్ధికి చిరునామాగా మారిందని తెలిపారు. ఇదే సందర్భంలో నూతనా కౌన్సిలర్లు కొల్లి రవికిరణ్, భూక్య ఉదయ జ్యోతి, కాసాని నాగ శేషా పద్మ, సింగరేణి రిటైర్మెంట్ ఎంప్లాయ్ శ్రీరామ్ మూర్తి,కాసాని చంద్ర మెహన్, కోటగిరి సీతారామస్వామి,సత్యవరపు సంపూర్ణ, మోటూరి మోహన్,మాజీ జెడ్పిటిసి జూపల్లి రమణారావు,ఓగ్గిలా పూజా,మోహన్ రెడ్డి, ఖూ ప్రకాష్,సాదు జోస్నాబాయి మరియు తదితరులు మాట్లాడుతూ..ఉద్యమ తెలంగాణ నేడు ఉజ్వల తెలంగాణగా రూపుదిద్దుకుందని హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాలు, పరిపాలనా రంగాల్లో కొత్త రాష్ట్రం విశేష పురోగతి సాధించిందని కొనియాడారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కీలక పాత్ర పోషించిందని, రాష్ట్ర అభివృద్ధి మోడల్ దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఆయన అన్నారు.?ఈ వేడుకల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ

**గాజులరామారం, జూన్ 2 (ప్రజా తీర్పు)**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గాజులరామారం సర్కిల్ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాజులరామారం సర్కిల్ ఉప కమిషనర్ యూ. వెంకట్ రాములు కార్యాలయ ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరులను స్మరించుకుంటూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ప్రమీల, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఛాఔవీ) నిఖిల్ రెడ్డి, సర్కిల్ కార్యాలయ సిబ్బంది పాల్గొని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకలు దేశభక్తి వాతావరణంలో ఉత్సాహంగా జరిగాయి

# పీర్జాదిగూడలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు.

### జాతీయ జెండా ఆవిష్కరించిన మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి.

**మేడిపల్లి/ జూన్ 2 ( ప్రజాతీర్పు )**



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి, పీర్జాదిగూడ డివిజన్లలో అమరవీరుల స్తూపం, తెలంగాణ తల్లి విగ్రహాల వద్ద పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు.అనంతరం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన బీఆర్ఎస్ అధినేత తెలంగాణ తొలిముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు (కేసీఆర్) నాయకత్వాన్ని గుర్తు చేసుకుంటూ తెలంగాణ ఆవిర్భావం వెనుక ఉన్న ఉద్యమ చరిత్రను కొనియాడారు.మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, "తెలంగాణ రాష్ట్రం అనేది కోట్లాది ప్రజల కల. ఆ కలను సాకారం చేయడానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వంలో జరిగిన ఉద్యమం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది."తెలంగాణ అనేది ఒక రాష్ట్రం మాత్రమే కాదు... అది త్యాగాల ఫలితం, ఆత్మగౌరవానికి ప్రతీక. అమరవీరుల ఆశయాలు, కేసీఆర్ చూపిన దిశే తెలంగాణ భవిష్యత్తుకు మార్గదర్శకం."తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన కేసీఆర్ చూపిన మార్గంలో రాష్ట్ర హక్కులు, ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, కొల్తూరి మహేష్, మధుసూదన్ రెడ్డి, కౌడే పోచయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, జావీద్ ఖాన్, యూత్ అధ్యక్షులు ప్రభు, ఆకుల మధుకర్, శ్యామల శ్రీనివాస్, జిలాని పాషా, కందుకూరి ఆంజనేయులు, బాలరాజు, పాశం నరేందర్ రెడ్డి,కోనేటి వెంకట్, మునికుంట్ల కిరణ్ గౌడ్, బుల్లెట్ శంకర్, ప్రవీణ్ రెడ్డి, శ్రీరాములు గౌడ్, అయోధ్య యాదవ్, శ్రీకాంత్, జోసెఫ్ రెడ్డి, శివరాజు, వారికల శ్రీనివాస్, రాయల అశోక్, సతీష్, శ్రీనివాస్ రెడ్డి, అశోక్ రెడ్డి, మల్లం వెంకటేష్ గౌడ్, వెంకట్, రామకృష్ణ, తిరుమలేష్,అమర్ పటేల్, ఖదీూా 7అధ్యక్షులు ఆకుల సత్యనారాయణ, పుల్ల శ్రీనివాస్, మేడబోయిన విజయ్ యాదవ్, జమీల్, సుభాన్, కళ్యాణి, ఇందిరా, లావణ్య, సరస్వతి, సరిత, సావిత్రి, సంధ్య, పన్నాభాయ్, అక్కలశ్రీనివాస్, శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ పై అవగాహన కార్యక్రమం

**కోహెడ, జూన్ 2 (ప్రజాతీర్పు)**

హుస్నాబాద్ నియోజకవర్గ బిజెపి మండల పార్టీ అధ్యక్షులు, ఎస్ఐఆర్ కోఆర్డినేటర్స్ లతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై మంగళవారం కోహెడ మండలం తంగాళ్లపల్లి గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బిజెపి పార్టీ తరపున ప్రతి పోలింగ్ బూత్ నుండి ఒక బిఎల్ఓ 2 లెక్కన నియోజకవర్గ వ్యాప్తంగా 309 బూతులకు సంబంధించి జాబితాను పార్టీకి, ప్రభుత్వ అధికారులకు పంపించినట్టు బిజెపి రాష్ట్ర నాయకుడు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి తెలిపారు. సర్ పోగ్రాంపై పార్టీ శ్రేణులను సమయత్త పరిచేందుకు జరిగిన ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకుడు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, సికింద్రాబాద్ పార్లమెంట్ కన్వీనర్ తడిసిన రాజశేఖర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం గావించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఓటర్ల జాబితాను పూర్తిగా సవరించడానికి సర్ పోగ్రాం ద్వారా చనిపోయిన ఓటర్లు, మరొక ప్రాంతానికి బదిలీ అయిన ఓటర్లు, తప్పుడు విధానంతో జాబితాలోకి వచ్చిన ఓటర్లు, నకిలీ ఓటర్లు, ఎక్కువ ప్రాంతాల్లో ఓటుహక్కు కలిగిన ఓటర్లు, చొరబాటు దార్ల ఓట్లు జాబితా నుండి తొలగించి, 18 సంవత్సరాలు అంతకంటే పైబడిన, అర్హులైన ఓటర్లను చేర్చేలా ఎన్నికల కమిషన్ నిర్ధారిస్తుందని పేర్కొన్నారు. ఇప్పటివరకు దేశంలో 11సార్లు నిర్వహించారని, 20 సంవత్సరాలకు ఒకసారి చేపట్టే ఈ కార్యక్రమంలో భాగంగా ఇప్పుడు



నిర్వహిస్తున్న సర్ నేపథ్యంలో ప్రతి పోలింగ్ బూత్ లో ఓటర్లను సరిచేసే ప్రక్రియలో బిజెపి పార్టీ పక్షాన ప్రతి పోలింగ్ బూత్ లో భాగస్వామ్యం చేసేందుకు మండలాల వారీగా పోలింగ్ బూత్ బిఎల్ఏ 2 లతో సమావేశాల నిర్వహించేందుకు, ప్రతి పది పోలింగ్ బూత్ లకు ఒక కోఆర్డినేటర్ అధికారులకు తోడుగా నిలిచి పనిచేసేవిధంగా పార్టీ శ్రేణులను సమాయత్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో శక్తికేంద్రాల వారీగా అవగాహన సదస్సులు నిర్వహించి చైతన్య పరిచేందుకు ఈ సమావేశంలో కార్యాచరణ రూపొందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కొకన్వీనర్ జనగామ వేణుగోపాల్ రావు జిల్లా నాయకులు సర్ నియోజకవర్గ కొర్డినెటర్స్ ఖమ్మం వేంకటేశం పైడిపల్లి పృధ్విరాజ్ గౌడ్ కోహెడ అక్కనపేట హుస్నాబాద్ చిగురుమామిడి సైదాపూర్ భీమదేవరపల్లి ఎల్కతుర్తి మండలాల బిజెపి అధ్యక్షులు జాలిగం రమేష్ రామంచ మహేందర్ రెడ్డి బుక్యా సంపత్ నాయక్ పోలోజు సంతోష్ దంచానాల శ్రీనివాస్ శ్రీరామోజు శ్రీనివాస్ మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ తో పాటుగా పార్టీ నాయకులు వెల్దండి రాజేంద్రప్రసాద్ శ్రీవర్ధన్ మోహన్ నాయక్ పిల్లి నర్సయ్య గౌడ్ ముప్పిడి శ్రీనివాస్ రెడ్డి జోగు చంద్రమౌళి ద్యాగల శేఖర్ ఎర్రవెల్లి హరిదాస్ పిల్లి ప్రకాష్ ఎగుర్ల ఐలేష్ గడ్డం అంకుష్ బుర్ర రమేష్ నాగవెల్లి వెంకటేష్ శ్రీరాముల రాములు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ డిసిసి కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన శాసనసభ్యులు, డిసిసి అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) జూన్ 2**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో మంగళవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, చొప్పదండి శాసనసభ్యులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం , మానకొండూరు ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఎస్సీ విభాగం చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం , కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్,ఆర్టీఏ జిల్లా సభ్యులు పడాల రాహుల్ అర్బన్ బ్యాంకు చైర్మన్ కర్ర రాజశేఖర్, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ తో పాటు పలువురు నేతలు, కార్యకర్తలు హాజరయ్యారు.ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులుమేడిపల్లి సత్యం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సత్యం మాట్లాడుతూ.. "2004 తెలంగాణ శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ కరీంనగర్ సాక్షిగా తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఆంధ్ర పెత్తందారులు, కొన్ని రాజకీయ పార్టీలు వ్యతిరేకించినప్పటికీ, తెలంగాణ ప్రజల ఆకాంక్షను గౌరవించి ఇచ్చిన మాట ప్రకారం సోనియా గాంధీ రాష్ట్రాన్ని ఇచ్చారని అన్నారు. నేడు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజల పక్షాన ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు . తెలంగాణ ఉన్నంతవరకు సోనియా గాంధీ పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది" అని అన్నారు. "గతంలో అనేక పార్టీలు మభ్యపెట్టినా, 2000 సంవత్సరంలో 3 రాష్ట్రాలు ఏర్పాటు చేసిన బీజేపీ తెలంగాణపై వివక్ష చూపిందని, కానీ సోనియా గాంధీ మాత్రం ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని అన్నారు.ఇదే కాంగ్రెస్ పార్టీ నిబద్ధతకు నిదర్శనం" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఆకుల నరసయ్య ఉప్పుల అంజని ప్రసాద్ పులి ఆంజనేయులు గౌడ్ మడుపు మోహన్ పత్తి మధుకర్ రెడ్డి శ్రావణ్ నాయక్ ఆకారపు భాస్కర్ రెడ్డి కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి గడ్డం విలాస్ రెడ్డి వెన్నం రజిత రెడ్డి విక్టర్ గంట శ్రీనివాస్ గుండాటి శ్రీనివాస్ రెడ్డి వెన్న రాజమల్లయ్య కామ్ రెడ్డి రామ్ రెడ్డి చర్ల పద్మ వంగల విద్యాసాగర్ నాగుల సతీష్ గడప శ్రీనివాస్ శ్రీరాముల రమేష్ మాదాసు శ్రీనివాస్ లింగంపల్లి బాబు కుంభాల రాజ్ కుమార్ చాంద్ శిల్ప పొరండ్ల రమేష్ కర్రె పావని సిరిపురం నాగప్రసాద్ సాయిని తిరుపతి కంకణాల జగదీశ్వర్ రెడ్డి పెంట శేఖర్ చింతల కిషన్ మూల జైపాల్ హాజీ బత్తిని చంద్రయ్య గౌడ్ మాలోతు మహాలక్ష్మి షబానా దండు రవీందర్ సుదర్శన్ బత్తిని రాజ్ కుమార్ పంజాల స్వామి గౌడ్ ఫజల్ జొన్నల రమేష్ మురళి న్యూస్ హసీనా నూనె గోపాల్ రెడ్డి కోట శంకర్ ఆవారు లత రూపు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మామిడి సత్యనారాయణ రెడ్డి పడి శెట్టి భూమయ్య మీసా రమాదేవి బండి శరణ్య గడ్డం శ్రీరామ్ రాచర్ల పద్మ పెద్దెల్లి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం...

- సేవా కార్యక్రమాలతో సమాజాభివృద్ధికి లయన్స్ క్లబ్ కృషి... క్లబ్ అధ్యక్షుడు మేకల మారుతి యాదవ్

**రామగిరి, జూన్ 02 (ప్రజాతీర్పు)**



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో సెంటినరీ కాలనీలోని అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలను ఎప్పటికీ మరువలేమని అన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా సమాజ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. అలాగే లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో విద్య, వైద్యం, ఆకలి నివారణ, పర్యావరణ పరిరక్షణ, నేత్రదాన అవగాహన వంటి అనేక సేవా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా సమాజంలోని అవసరమైన వర్గాలకు మరింత చేరువై సేవా కార్యక్రమాలను క్లబ్ సభ్యుల సహకారంతో విస్తృతంగా చేపట్టేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ మొలుమూరి శ్రీనివాస్, క్లబ్ డైరెక్టర్లు ఉమ్మడి కమాన్ పూర్ మండలం మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి, డాక్టర్ శరణ్య, బుద్ధార్తి బుచ్చయ్య, కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తోట చంద్రయ్య, కుమారస్వామి, శ్రీనివాసచారి, బోనాల సతీష్, బాలసాని సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జాతీయ జండా, బి ఆర్ ఎస్ జండాను ఆవిష్కరించిన మంద సంజీవ రెడ్డి**

**బోడుప్పల్ /జూన్ 02, ( ప్రజాతీర్పు )**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ మాజీ ఎంపీటీసీ మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలకు బోడుప్పల్ సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవ రెడ్డి, బోడుప్పల్ కార్పొరేషన్ మాజీ మేయర్ సామల బుచ్చి రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, మీసాల కృష్ణ, డివిజన్ నాయకులు, కార్యకర్తలు,పార్టీ శ్రేణులు పాల్గొని పార్టీ ఆఫీస్ మెయిన్ రోడ్డు వద్ద ఎర్పాటు చేసిన జాతీయ జండా, మరియు బిఆర్ఎస్ పార్టీ జండాను ఆవిష్కరించడం జరిగింది. ఆ తర్వాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు జ్ఞానమాల సమర్పించి నివాళు లర్పించారు,ఈ సందర్భంగా మంద సంజీవరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో అమరుల తాగ్యఫలమే తెలంగాణ అని తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎవరు ఒప్పుకున్న ఒప్పుకోకున్న తెలంగాణ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చెంద్రశేఖర్ రావు కృషి వార్ణించలేనిదని సాధించుకున్న తెలంగాణ ను పది సంవత్సరాలలో అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన వ్యక్తి ఎవరైన ఉన్నరు అంటే అది కేవలం కెసిఆర్ అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు,కార్యకర్తలు,పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## మాసాయిపేట మండలంలో ఘనంగా తెలంగాణ 12వ రాష్ట్ర అవతరణ దినోత్సవం రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

- అమరుల త్యాగాన్ని గుర్తు చేసుకున్న ప్రజలు.
  ఆరు దశాబ్దాల సుదీర్ఘ పోరాటం ఫలితం.
- ఎందరో అమరులు అందరికీ వందనం
- గండాలని దాటుకొని గమ్యాన్ని ముద్దాడిన చరిత్రాత్మక రోజు

**( వంజరపు ఎల్లం ప్రజాతీర్పు ప్రతినిధి మాసాయిపేట ) జూన్ 2**

మెదక్ జిల్లా మాసాయిపేట్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండా ఆవిష్కరణ ఘనంగా జరిపారు. మొదట గ్రామ చావిడి, గ్రామపంచాయతీలో సర్పంచ్ కృష్ణారెడ్డి, తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో జ్ఞాన జ్యోతి, ఎంపీడీవో కార్యాలయంలో జ్ఞానేశ్వర్, లైబ్రరీ జలాల్, అంగన్వాడీ లో భూదేవి, జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో ఎంఈఓ మధుసూదన్ రావు జెండాలను ఆవిష్కరించారు అనంతరం వక్తలు మాట్లాడుతూ సుదీర్ఘ పోరాటం తర్వాత వచ్చిన తెలంగాణ ఫలాలను మనం ప్రత్యక్షంగా అనుభవిస్తున్నామని రానున్న రోజుల్లో తెలంగాణ అభివృద్ధి దిశగా పయనిస్తుందని దేశంలో మొట్టమొదటి రాష్ట్రంగా నిలిపేందుకు నాయకులు,ప్రజాప్రతినిధులు, మేధావులు కృషి చేస్తున్నారని అమరుల త్యాగం మరువలేనిదని తెలంగాణ ప్రజలు ఇప్పటికీ మర్చిపోలేరని తెలిపారు. అలాగే మండలంలో ఉన్న హకీంపేట్, అచ్చంపేట, బొమ్మారం, నాగసాన్పల్లి, కొప్పులపల్లి, చెట్ల తిమ్మాయిపల్లి, స్టేషన్ మాసాయిపేట్, పోతన శెట్టిపల్లి గ్రామాలలో కూడా వారు వారి కార్యాలయంలో జెండాని ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంచుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పసుల వెంకటేశం, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ నాగిరెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ నర్సింలు, మాజీ సర్పంచ్ నాగరాజు, మాజీ ఎంపిటిసి సిద్ధిరాములు గౌడ్, సెక్రటరీ రాణి, కాంగ్రెస్, టిఆర్ఎస్ మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు,నూతన పాలకవర్గం, మరియు గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

# వినతి పత్రం ఇవ్వడానికి వెళ్తే పోలీసులు అడ్డుకోవడం తగదు

**క్యాంపు ఆఫీసులో వినతిపత్రం ఇచ్చిన జేఏసీ నాయకులు**

**హుస్నాబాద్ జూన్ 02 ప్రజా తీర్పు**

హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల ర్యాలీ అంబేద్కర్ చౌరస్తా నుండి క్యాంప్ ఆఫీస్ వద్దకు నడుస్తున్న క్రమంలో పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. తెలంగాణ అవతరణ దినోత్సవము రోజున మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఉద్యమకారుల సమస్యలపై వినతిపత్రం ఇవ్వడానికి వెళితే అడ్డుకోవడం అంటే ఉద్యమకారులను అవమానించేడ మేనని జేఏసీ మండిపడింది.మంత్రి క్యాంపు ఆఫీస్ లో లేనప్పటికీ ఓ ఎస్ డి కి వినతిపత్రం ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారుల గుర్తింపు కమిటీని ఏర్పాటు చేయడాన్ని హుస్నాబాద్ నియోజకవర్గ ఉద్యమకారులు హర్షం వ్యక్తం చేశారు. అయితే ఆ కమిటీ కేవలం రాజకీయ కమిటీ లాగా ఉండడం వల్ల సమగ్రంగా లేదని, అందులో ఉద్యమ సంస్థల ముఖ్యులను , మేధావులను చేర్చాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ జూన్ 2 న మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతి పత్రం ఇవ్వడానికి నియోజక వర్గం లోని ఉద్యమకారులందరూ రాజకీయ పార్టీలకతీతంగా , ఉద్యమ సంస్థలు, ఉద్యోగ ఉపాధ్యాయ, రిటైర్డ్ ఉద్యోగులు, విద్యార్థి, యువజన, కర్షక , కార్మిక, జర్నలిస్టుల, వివిధ వృత్తి సంఘాల ఉద్యమకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేఏసీ హుస్నాబాద్ నియోజక వర్గ కన్వీనర్ కవ్వ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... ఉద్యమ కమిటీ లో రిటైర్డ్ జడ్జి లేదా ఐఏఎస్ , ఐపీస్ లను కమిటీ లో సభ్యులుగా చేర్చి విస్తరించడం ద్వారా సమగ్రంగా ఉంటుందని,కేసులకు



సంబంధం లేకుండా నికార్సైన ఉద్యమ కారులను గుర్తించాలన్నారు. జేఏసీ హుస్నాబాద్ నియోజకవర్గం కో కన్వీనర్ మేకల వీరన్న యాదవ్ మాట్లాడుతూ.... ఉద్యమకారులకు 250 గజాల ఇండ్ల స్థలాలు, రూ. 25 వేల పెన్షన్, ఉచిత విద్య, వైద్యం, ఉచిత ఆర్టీసీ ప్రయాణం అందించాలని, ఉద్యోగ అవకాశాలు కోల్పోయిన వారికి వయస్సుతో సంబంధం లేకుండా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు.జేఏసీ కో కన్వీనర్ ద్యాగల సారయ్య మాట్లాడుతూ... ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జనసభ, తెలంగాణ ప్రజాఫ్రంట్ ప్రజాసంఘాల ప్రతినిధులు బీఆర్ఎస్, సీపీఐ, బీఎస్పీ , అంబేద్కర్ సంఘాల ఉద్యమకారులు పాల్గొన్నారు. కోయడ కొమురయ్య, సుధీర్ బాబు,అన్వర్ , వంగ వెంకట్రాంరెడ్డి,ఐలెని మల్లికార్జునరెడ్డి, ఎడబోయిన తిరుపతి రెడ్డి, గడిపే మల్లేష్,అందే స్వామి,గాదెపాక రవీందర్, జగదీశ్వర్, కొండెల్లి, బత్తుల చంద్రమౌళి, గడిపే కొమురయ్య, పెట్టెం కుమారస్వామి, రాంచంద్రం,మాట్ల వెంకటస్వామి,కన్నోజు రామకృష్ణ, బండి రమణ రెడ్డి, భూక్యా మంగ,లావుద్యా మానస,సూరంపల్లి పరుశురాం,ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్, బుర్ర పరుశరాములు గౌడ్, చెప్యాల ప్రకాశ్, వేముల జగదీశ్, అందే స్వామి, మెతుకు కొమురయ్య, ఐలేని సంజీవరెడ్డి, గూడెం లక్ష్మి,పచ్చిమట్ల రవీందర్ గౌడ్, చిత్తారి శ్రీనివాస్, తొందూరి ఎల్లయ్య, అబ్బరబోయిన రవీందర్, నాంపల్లి సమ్మయ్య, వికాస్ యాదవ్, హరీష్,కొండల్ రెడ్డి, కండె సుధాకర్,ప్రభాకర్ రెడ్డి, రాజలింగం నాయక్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, అశోక్ బాబు, కవ్వ వెంకట్రాంరెడ్డి, శ్యామ్ గౌడ్, చక్రపాణి, గీకురు రవీందర్, భాస్కర్ నాయక్,ప్రవీణ్, కళ్లెం లక్ష్మణ్, దొంతరాబోయిన శ్రీనివాస్, అరవింద్ గౌడ్,గద్దల రమేష్, బండి పుష్ప, స్వరూప,రజని, ఎల్లవ్వ, పత్తేమ్ రమేష్, శ్రీనివాస్, బూర వెంకన్న, లక్ష్మణ్ నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట గ్రామపంచాయతీలో... తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం...



**( చింతలపల్లి వేణు రెడ్డి ప్రజా తీర్పు రాజన్న సిరిసిల్ల జిల్లా) జూన్ 2**

గార్ల తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం.ను పురస్కరించుకొని మంగళవారం స్థానిక మండల పరిధి రామన్నపేట గ్రామపంచాయతీలో సర్పంచ్ ఉ ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు ప్రజలు జెండాను ఆవిష్కరించారు సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేస్తూ, రాష్ట్ర ఆవిర్భావం కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరులను స్మరించుకుంటూ వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అంగన్వాడి సిబ్బంది గ్రామపంచాయతీ బిజెపి నాయకులు కాంగ్రెస్ నాయకులు టిఆర్ఎస్ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020